

శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా లక్ష్మి సహస్ర నామ స్తోత్ర పారాయణములు

16లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 28, డిసెంబర్ 2024 16 పేజీలు



# ఎన్యుమరేటర్ల.. ఎదురుచూపులు!

2లో..

## -నెల రోజులు గడుస్తున్నా అందని పైకం

భువనగిరి, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే చేసిన ఎమ్యూమరేటర్‌లకు సూపర్‌వైజర్‌లకు నెల రోజులు గడిచిపోతున్నా సర్వే డబ్బులను జమ చేయడం లేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నవంబర్ 9 నుంచి 19 వరకు ఎమ్యూమరేటర్‌లు, సూపర్‌వైజర్‌లు ఇంటింటి సర్వే నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 1938 మంది ఎమ్యూమరేటర్‌లతో పాటు 10 మంది ఎమ్యూమరేటర్‌లకు ఒక సూపర్‌వైజర్ చొప్పున ఈ సర్వేలో పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని భువనగిరి డివిజన్ పరిధిలో 12 మండలాల్లో చేసిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు 800ల మంది డాటా ఎంట్రీ ఆపరేటర్‌లను నియమించారు. అలాగే చౌటుప్పల్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల పరిధిలోని గ్రామాల్లో సర్వే చేసిన వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచడానికి 500ల మందిని డాటా ఎంట్రీ ఆపరేటర్‌లను నియమించి ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ సర్వేను జిల్లాలో విజయవంతం చేశారు. సర్వే పూర్తి అయ్యి 40 రోజులు గడుస్తున్నా ఎమ్యూమరేటర్‌లకు, సూపర్‌వైజర్‌లకు కంప్యూటర్ ఆపరేటర్‌లకు సర్వే డబ్బులను చెల్లించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిన నేటికి ఏ ఒక్క సర్వే సిబ్బంది ఖాతాల్లో సర్వే డబ్బులు జమ చేసిన దాఖలాలు కనిపించడం లేదు.

# జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తమ సమస్యలు పరిష్కరించాలని ,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,కనీస వేతనం 26వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, అందుకు సపరేట్‌గా గ్రాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదబీమా,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . అసెంబ్లీ సమావేశాల్లో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు.




వివరాలు లోపలి పేజీల్లో...

## ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించిన

# ఆర్థిక చాణిక్యుడు

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన సమయం. ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరచకపోతే దేశ అభివృద్ధి దెబ్బతినే పరిస్థితి. ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి బాటలో పయనిస్తుంది. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించి ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించేందుకు దేశ ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ తనకున్న జ్ఞానాన్ని రంగరించి ఆర్థిక సంస్కరణల ను ప్రవేశపెట్టి అమలుపరచి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరిచారు. నేటికీ దేశ ఆర్థిక వ్యవస్థ ఈ స్థాయిలో ఉందంటే

అభివృద్ధిలో అందరినీ భాగస్వామ్యం చేసిన మచ్చలేని రాజనీతిజ్ఞుడు

ఆర్థిక సవాళ్లు అధిగమించేలా చర్యలు

ఆయన జ్ఞానం ఆదర్శనీయం

మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్ మృతికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంతాపం



2లో..

# ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించిన.. ఆర్థిక చాణిక్యుడు

(మొదటి పేజీ తరువాయి..)

అందుకు మన్మోహన్ సింగ్ కారణమని చెప్పక తప్పదు. ఆర్థిక స్వేచ్ఛకు ఆధ్యుడుగా, ప్రపంచం మెచ్చిన రాజనీతిజ్ఞుడిగా అభివృద్ధిలో అందరిని భాగస్వామ్యం చేసి ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి ఆర్థిక సంస్కరణల పితామహుడిగా పేరుగాంచిన వ్యక్తి డాక్టర్ మన్మోహన్ సింగ్. ఆర్థిక మంత్రిగా, రెండు పర్యాయాలు దేశ ప్రధానమంత్రిగా మచ్చలేని వ్యక్తిగా పేరు తెచ్చుకొని సమర్థవంతమైన పరిపాలన దేశానికి అందించి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందరి ప్రశంసలను అందుకున్న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరనిలోటని రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో నాయకులు సంతాపం ప్రకటించారు. అధికార పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు మన్మోహన్ సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమని రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నల మాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. క్రమశిక్షణకు మారుపేరని నమ్మిన సిద్ధాంతం జీవితకాలం ఆచరించిన గొప్ప మనిషి అన్నారు. యూపీఏ ప్రభుత్వము హయాంలో ఎన్నో విప్లవాత్మకమైన చట్టాలు తెచ్చి అమలు చేసిన గొప్ప రాజనీతిజ్ఞుడన్నారు. ఆయన మృతి దేశానికి తీరనిలోటని ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. నిశ్శబ్ద సంస్కర్త అని దేశంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, సమాచార హక్కు, విద్యాహక్కు తదితర చట్టాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కోదాడ ఎమ్మెల్యే నల మాద పద్మావతి రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన చేసిన కృషి ఎనలేనిదని పీసీసీ సభ్యులు కొప్పుల వేనారెడ్డి అన్నారు. దేశ పురోగతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని కాంగ్రెస్ పార్టీ గొప్ప నాయకుడిని కోల్పోయిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆయన చిత్తశుద్ధి ప్రజాసేవ అంకితభావం అందరికీ ఆదర్శప్రాయం కావాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ద్రవయోల్బనము ఆకాశాన్నంటిన సమయంలో దేశం విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ కు దక్కుతుందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. 1932 సెప్టెంబర్ 26న పంజాబ్ రాష్ట్రంలో జన్మించిన మన్మోహన్ సింగ్ 1952లో పంజాబ్ యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1954లో మాస్టర్స్ పట్టా పొందారు. ఆ తర్వాత ఆక్స్ఫర్డ్ లో నఫీల్డ్ కాలేజీలో పీహెచ్డీ పూర్తి చేశారు. అర్థశాస్త్ర లెక్చరర్ గా పనిచేశారు. 1966 నుంచి 1969 వరకు ఐక్యరాజ్యసమితిలో పనిచేశారు. 1982 నుంచి 1985 వరకు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్గా పనిచేశారు. 1985 నుంచి 87 వరకు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడుగా పని చేశారు. 1991లో అస్సాం నుంచి మొదటిసారిగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1991లో యూజీసీ చైర్మన్గా పని చేశారు. 1990లో ప్రధాని ఆర్థిక సలహాదారుడుగా నియమించబడ్డాడు. 1991 నుంచి 1996 వరకు కేంద్ర ఆర్థిక మంత్రిగా 2004 నుంచి 2014 వరకు వరుసగా రెండు పర్యాయాలు దేశ ప్రధానమంత్రిగా పనిచేశారు. నిజాయితీకి మచ్చలేని వ్యక్తిత్వానికి ప్రతీక మన్మోహన్ సింగ్. విమర్శకుల నుండి కూడా ప్రశంసలను అందుకున్నారు. దేశ పదమూడో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన ప్రవేశపెట్టిన విప్లవాత్మకమైన సంస్కరణలు దేశాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించాయి. నేల చూపులు చూస్తున్న ఆర్థిక వ్యవస్థ ను తలెత్తుకునేలా చేశాడు. మన్మోహన్ ఎక్కువగా మాట్లాడరని దూకుడుగా వ్యవహరించాలని మోనంగా ఉంటారని మంత్రులు, ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ఆయన తీసుకువచ్చిన కీలక చట్టాలు ప్రజలకు ఎంతో ప్రయోజనాన్ని కలిగించాలని పేర్కొన్నారు. ముందు చూపు ఉన్న నేత అని విశిష్ట నాయకులలో ఆయన ఒకరిని ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ చారిత్రాత్మకంగా నిలిచిపోయిందన్నారు. లైసెన్స్ రాజ్ వ్యవస్థను కూకటివేళ్లతో పెకలించడంతోపాటు ఎగుమతులపై ఉన్న సబ్సిడీలను ఎత్తివేయడం దిగుమతులపై ఉన్న అధిక పనులను తగ్గించటము వంటి నిర్ణయాలను ధైర్యంగా తీసుకున్నారని మంత్రులు ఎమ్మెల్యేలు కొనియాడారు. ప్రత్యక్ష పనుల విధానాన్ని సరళీకరించారు. బ్లాక్ మనీ కి ఎంతోవరకు అడ్డుకట్ట వేయగలిగిందన్నారు. మన్మోహన్ సింగ్ పాలన కాలంలో దేశంలో 3 జి, 4 జి సేవలు ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం ఊపందుకుంది. ఆధార్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. భూ సేకరణ చట్టాన్ని ఆధునికి కరించారు. ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ మన్మోహన్ హయాంలోనే ఏర్పడింది. దేశంలో కోట్ల మంది సన్న చిన్న కారు రైతులకు కోట్ల రూపాయల రుణమాఫీ చేయించిన ఘనత మన్మోహన్ కు దక్కుతుందని నాయకులు పేర్కొన్నారు. ఐదు పర్యాయాలు రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1999లో దక్షిణ ఢిల్లీ నుంచి లోక్సభ సభ్యుడిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా సంచలన నిర్ణయాలు తీసుకున్న మన్మోహన్ సింగ్ అందరికీ దారి చూపిన దార్శనికుడని ఆయన మృతి దేశానికి తీరనిలోటని మంత్రులు , ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు నాయకులు అన్నారు. ఘనంగా నివాళులు అర్పించారు. సంతాపాలు ప్రకటించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి...

## మన్మోహన్ మహోన్నత వ్యక్తి అని కొనియాడిన నేతలు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

భారత మాజీ ప్రధానమంత్రి ఆర్థికవేత్త తన నూతన సంస్కరణలతో దేశాన్ని ఉన్నత స్థానంలో నిలిపిన మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మన్మోహన్ సింగ్ మృతి చెందిన సందర్భంగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ శాసనమండలి సభ్యులు కోట్ల నాగేశ్వరరావు బాలసాని లక్ష్మీనారాయణ ల తో కలిసి వారు మాట్లాడుతూ ఈ దేశం ఆర్థిక మార్గదర్శిని కోల్పోయామని, ఇలాంటి మహోన్నత నేత దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన రూపశిల్పి, అనేక ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి పేదరికాన్ని నిర్మూలించడంలో ముఖ్యపాత్ర పోషించించారని పేర్కొన్నారు . ఒక సామాన్య కుటుంబం నుంచి గొప్ప ఆర్థిక వేత్తగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా ,పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా, ఈ దేశానికి సేవలందించిన గొప్ప జ్ఞాని నీ ఈ దేశం ఎప్పటికీ మరవబోదని అన్నారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రేపటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి మూడవ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తూ ,వారం రోజులపాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కార్యనిర్వాహక అద్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా ఓ బి సి సెల్ ఎస్సీ సెల్ కిసాన్ కాంగ్రెస్ కాంగ్రెస్,మైనారిటీ అద్యక్షులు యడ్లపల్లి సంతోష్, పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్ గౌడ్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాద్యక్షులు వడ్డేబోయి నా నరసింహారావు, వడ్డే నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య, ఎంపీ కార్యాలయ ఇన్చార్జి చంద్రశేఖర్,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వర్లు, దొడ్డా నగేష్ ,మిక్కిలినేని మంజులనరేందర్, జిల్లా అధ్యక్షులు ఎండి వై పాషా కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొంటేముక్కల నాగేశ్వరరావు ఉపద్యక్షులు గజ్జెల్లి వెంకన్న,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, తూములూరి లక్ష్మి నరసింహారావు, వాసిం భాయ్, మహమూద్, దొడ్డా ప్రవీణ్,నారపోగు సుదర్శన్,దేవపొంగు సుదర్శన్, ఐ ఎన్ టి యు సి ఫజల్, తుపాకుల వెంకన్న, ,,ఫరీద్ ఖాద్రి, రమణ, భాస్కర్,దుంపల రవికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# హర్యాన జాతీయ సైన్స్ ఫేయిర్లో రెజొనెన్స్ విద్యార్థులు

## విద్యార్థులను అభినందించిన హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 27, ప్రభాత వార్త:

సైన్స్ ఫేయిర్లో జాతీయ స్థాయికి ఎన్నికైన స్థానిక రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు డి.శ్రీవల్లి, జి.గాయత్రి స్పోర్ట్ యునివర్సిటి ఆఫ్ హర్యానలో నిర్వహించబడుతున్న 51వ జాతీయ సైన్స్ ఫేయిర్లో తమ ‘బేబి మానిటరింగ్ సిస్టం ప్రాజెక్టను ప్రదర్శించారు. స్పోర్ట్ యునివర్సిటి ఆఫ్ హర్యానలో నిర్వహించబడుతున్న 51వ జాతీయ సైన్స్ ఫేయిర్కు ముఖ్య అతిధిగా విచ్చేసిన హర్యాన గవర్నర్బండారు దత్తాత్రేయ ప్రత్యేకించి తెలంగాణ నుంచి ఎంపిక అయిన ఖమ్మం రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులచే నిర్మించి, ప్రదర్శించబడిన ‘బేబి మానిటరింగ్ సిస్టం ప్రాజెక్టను సందర్శించి సమాజంలోని సమస్యల పరిష్కారానికి నూతన ఆలోచనలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరించి చిన్న పిల్లల సంరక్షణను దూర ప్రాంతాలలో, ఉద్యోగాలలో ఉన్న తల్లిదండ్రులు మానిటరింగ్ చేసుకునే విధంగా ప్రాజెక్ట్ రూపకల్పన చేసిన రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు.

# సర్వే డబ్బులు ఎప్పుడు వచ్చేనో ..?

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో 2,60,559 కుటుంబాల సమగ్ర కుటుంబ సర్వే వివరాలను సేకరించారు. ఇదిలా ఉండగా ఎమ్యూమరేటర్లకు రూ.10వేలు, సూపర్ వైజర్లకు రూ.12వేలుగా చెల్లించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసినట్లు సమాచారం. ఇందుకు గాను జిల్లాకు కోట్లాది రూపాయలను విడుదల చేసి రోజులు గడిచిపోతున్నా సర్వే సిబ్బందికి నిధులు విడుదల చేయక పోవడమే కాకుండా సర్వే సిబ్బంది బ్యాంకు వివరాలను జిల్లా ప్లానింగ్ అధికారులకు క్షేత్రస్థాయి అధికారులు చేరవేశారు. అయినా సంబంధిత సొమ్ముగా సర్వే సిబ్బంది ఖాతాలో జమకు నోచుకోకపోవడంతో సర్వే డబ్బుల కోసం నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సర్వే సిబ్బందికి సకాలంలో డబ్బులు చెల్లించేలా ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

# ముదిరాజ్ సంఘ క్యాలెండర్ ను ఆవిష్కరణ

ఖమ్మం డిసెంబర్ 27, ప్రభాత వార్త:

ఖమ్మం నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం మారబోయిన



శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ను సంఘం వ్యవస్థాపకులు కాశబోయిన అనంత రాములు, పతానపు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిట్టల నాగేశ్వర రావు, పిట్టల వెంకట నర్సయ్య, మత్స్య శాఖ జిల్లా అడహాక్ కమిటీ చైర్మన్ మామిడి వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులు రావుల హన్మంత రావు ,కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్,జర్నలిస్టు పెరబోయిన తిరుపతి రావు, ములకలపల్లి సంఘమేశ్వరరావు,గోల్కొండ అంజయ్య,నర్ల శేషు పాల్గొన్నారు.

# తనిష్క కు గానకోకిల పురస్కారం.

ఖమ్మం, కల్చరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ సీనియర్ జానపద కళాకారిని కొనకండ్ల తనిష్క కు శుక్రవారం ఉద్యమ గాన కోకిల పురస్కారం లభించింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నీ రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కారాల ప్రధానోత్సవం లో, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, యుటిపిఎం సంస్థ నిర్వాహకులు మేకల చంద్రశేఖర యాదవ్, సుదర్శన్



మార్వాడి, రమేష్, చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ గాన కోకిల పురస్కారం అందుకున్న తనీష్కను జిల్లా కు చెందిన పలువురు కళాకారులు , సాహితీవేత్తలు , ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఐటిడిఏలో జాతీయ పతాకం అవనతం

భద్రాచలం, ప్రభాతవార్త :

భారత మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందున తెలంగాణ రాష్ట్ర సి.ఎస్.శాంతి కుమారి ఆదేశానుసారం, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ సూచనల మేరకు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పిస్తూ ఏడు రోజులు సంతాప దినాలతో పాటు జాతీయ పతాకాన్ని అవనతం చేయాలని ఆదేశాలు రావడం జరిగిందని ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం ఐటీడీఏ ఆవరణలో జాతీయ పతాకాన్ని అవనతం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి 12 గంటల సమయంలో అకాల మరణం చెందడంతో తెలంగాణ ప్రభుత్వం ఆయనకు సంతాప సూచకంగా ఏడు రోజులు సంతాప దినాలతో పాటు జాతీయ పతాకం అవనతం చేయాలని సిఎస్ ఆదేశించడంతో ఐటీడీఏ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవనతం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ కార్యాలయం సిబ్బంది శివానంద్, బిక్ష, భాస్కర్, పవన్, కళ్యాణ్, తులసి, సూర్యకాంతం, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 27:*

భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణ రూపకర్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాలియాలోని ప్రధాన సెంటర్లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని, వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని, ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, వైస్ చైర్మన్ గౌరవ సలహాదారుడు పిల్లి ఆంజనేయులు, తక్కెళ్ళపల్లి సైదులు, అనేపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీను, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి వెంకట్ రెడ్డి, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండు నాయక్, మైనార్టీ సెల్ నియోజవర్గ



అధ్యక్షుడు మజాహార్ మోహినిద్దీన్, డైరెక్టర్ గౌస్, పొదిల కృష్ణ, యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, మాజీ ఉపసర్పంచి పాంపాటి శ్రీనివాస్,నామిని సుధాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవల్లి రంజిత్, రావుల వెంకటేశ్వర్లు,వట్టి కోటి శ్రీనివాస్, పల్ రెడ్డి సత్య నారాయణ రెడ్డి, చందు నాయక్, గార్లపాటి శేఖర్, నాగార్జున రెడ్డి, దండం రామ్ రెడ్డి, మనోహర్, పిట్టల కొండలు, అఖిల్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 27*



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని నాగార్జున సాగర్ ఓబీసీ అధ్యక్షులు జంగయ్య అన్నారు,శుక్రవారం నాగార్జున సాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్య ఆధ్వర్యంలో పైలాన్ కాలనీ గాంధీ బజార్ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివారణ అర్పించారు,ఈ సందర్భంగా పట్టణ నాయకులు జంగయ్య మాట్లాడుతూ దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలను ముందుగా గుర్తు చేసుకున్నారు,ఆర్థిక వేత్తగా,సంస్కరణల సారథిగా మన్మోహన్ ను దేశం మొత్తం గుర్తిస్తోందన్నారు.ఆర్బీఐ సహా ఎన్నో కీలక పదవుల్లో ఆయన సేవలు అందించారని కొనియాడారు.కాంగ్రెస్ నాయకులు జయరాం,వేణు,సుమన్ మీసేవ ,వై ఎస్ ఎన్ రెడ్డి,రామ్మోహన్రావు,టి వెంకటేశ్వర్లు, చంద్రకాంత్, సలీం, మల్లకాంత్, ఏసు, రాజా, విగ్నేష్ మరియు వర్తక సంఘ సభ్యులు నాగరాజు,రఘునందన్,భువనగిరి లక్ష్మీ నారాయణ తదితరులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి సంతాపం తెలియజేశారు.

## భారతదేశ గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 27:*



భారతదేశం గొప్ప ఆర్థిక వేత్త, సంస్కరణల కర్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మృతి పట్ల తన సంతాపాన్ని వ్యక్తపరిచారు. దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని ఒక ఆర్థిక వేత్తగ, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధాన మంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు.

## మునావత్ ద్వాలి మృతి బాధాకరం

**దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**పెద్ద అడిశర్లపల్లి,27 డిసెంబర్ ప్రభాతవార్త :** పిఏపల్లి మండలం పుట్టంగండి మాజీ ఉప సర్పంచ్ జాబర్ తల్లి మునావత్ ద్వాలి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం నాడు పుట్టంగండి గ్రామంలో ద్వాలి మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ద్వాలి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ద్వాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, ఎర్ర యాదగిరి,రాయనబోయిన శ్రీను, కర్నాటి రవి కుమార్,వెంకట్రావు, బీమా, నార్య నాయక్,వెంకటయ్య,తదితరులు ఉన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలి

*పెద్దవూర, డిసెంబర్ 27 ప్రభాతవార్త:*



గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయు జిల్లా నాయకులు ఎస్.కె.బషీర్, మండలాధ్యక్షులు మంగా రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు డిసెంబరు 27, 28 రెండు రోజులలో టోకెన్ సమ్మెలో భాగంగా మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులందరూ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించి, అనంతరం మండలాభివృద్ధి అధికారి కార్యాలయ ఎదుట సమ్మెలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కారోబారో బిల్ కలెక్టర్స్ ప్రత్యేక హోదా కల్పించాలని, ఆరోగ్యబీమా, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వ గ్రాంట్ ద్వారా నేరుగా జీతాలు ఇవ్వాలని డిమాండ్‌లతో సమ్మెలో కూర్చున్నారు. రాష్ట్ర, జిల్లా తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కన్వీనర్ రామకృష్ణ, డీవైఎఫ్ మండల కార్యదర్శి మైనోద్దీన్, గ్రామపంచాయతీ కార్మికులు ప్రభాకర్, అంజిరెడ్డి, సంతోష్, లక్ష్మమ్మ, శంకర్, పాపమ్మ, కేశవులు, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

**నిడమనూరు 27 ప్రభాతవార్త**



నిడమనూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో శుక్రవారం ముప్పారం గ్రామానికి చెందిన మామిడి కోటయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకత సత్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లంపల్లి మైసయ్య, మాజీ సర్పంచ్ దేవస్థానం చైర్మన్ మేరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అక్రమ ఇసుక లారీలు స్వాధీనం, కేసు నమోదు

*మేళ్లచెరువు డిసెంబర్ 27 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన మేళ్ల చెరువులో రేవూరు రహదారి వైపు నుంచి ఆంధ్రప్రదేశ్ నుంచి అక్రమంగా వస్తున్న రెండు ఇసుక లారీలను స్వాధీన పరుచు కున్నామని, కేసు నమోదు చేశామని శుక్రవారం ఎస్ఐ పరమేష్ తెలిపారు.

## పేకాట స్థావరంపై దాడి: నలుగురి అరెస్టు

*త్రిపురారం. ప్రభాతవార్త:*

పేకాట స్థావరంపై దాడి చేసిన ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నీలాయ గూడెం గ్రామ శివారులో విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట శిబిరం పై దాడి చేసి, పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి నలుగు రిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి నుండి..20,560/ నగదు తో పాటు 4 స్మార్ట్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు,పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వై.ప్రసాద్ తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో మృతి చెందిన గోవింద్ కుటుంబాన్ని ఆదుకోవాలి

దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**పెద్ద అడిశర్లపల్లి ( నేరడుగొమ్ము) 27డిసెంబర్ ప్రభాత వార్త:** నేరడుగొమ్ము మండలం కాచారాజుపల్లి గ్రామంలో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన బద్దెల గోవింద్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం కరెంటు షాక్ తో మృతి చెందిన గోవింద్ దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం గోవింద్ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గోవింద్ మృతి బాధాకరం అని ఆయన అన్నారు.గోవింద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.గోవింద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట వాడిత్య బాలు,రమావత్ తులిసిరామ్, వాడిత్య లాలు,తదితరులు ఉన్నారు.

## నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ

*మునగాల డిసెంబర్ 27 ప్రభాతవార్త*

నేడు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఏపీ ఓ శైలజ ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండల వ్యాప్తంగా నిర్వహించిన ఉపాధి హామీ పనుల నిర్వహణపై 2023 మార్చి 1నుండి 2024 మార్చి 31వరకు సామాజిక తనిఖీ బృందాలు ఈనెల 23 నుండి 28 వరకు గ్రామాల వారీగా సామాజిక తనిఖీ నిర్వహించి, తుది నివేదిక సమర్పించుటకై ప్రజా వేదిక సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ మండలంలోని అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు ఉపాధి కూలీలు, మాజీ ప్రజా ప్రతినిధులు సామాజిక తనిఖీ ప్రజావేదిక సభకు హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నడిగూడెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ఎడమకాలపై గల లిఫ్టులలో 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలని విద్య అర్హత కలిగిన వారికి లిఫ్ట్ ఆపరేటర్లుగా, విద్యార్హత లేని వారికి వాచ్ మెన్ గా లస్కర్లుగా తీసుకోవాలని భారీ నీటి పరద శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారిని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ కోరారు. శుక్ర వారం నడిగూడెం మండల కేంద్రంలో లిఫ్ట్ సిబ్బంది తో కలిసి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు లిఫ్టుల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి లిఫ్టులనే నమ్ముకొని రైతులు జీతాలు ఇచ్చిన ఇవ్వకున్నా పనిచేస్తున్న వారిని విద్య అర్హతలను బట్టి ఆపరేటర్లు, లస్కర్లు,వాచ్మెన్గా తీసు కోవాలని ఆయన అన్నారు. చాలి చాలని వేతనాలతో లిఫ్టులనే నమ్ము కొని వేట్టి చాకిరి చేస్తున్న వారిని బజారున పడి వేయవద్దని నీటిపారుదల శాఖ మంత్రి నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుంటే వారి కుటుంబాలు బజార్ పాలు అవుతాయని వారిని ప్రభుత్వం యధావిధిగా కొనసాగిస్తూ కనీస వేతనాన్ని అమలు చేయాలని



కోరారు. ఈ కార్యక్రమంలో ఎడమ కాలవల లిఫ్టు ఆపరేటర్లు సంఘం ప్రధాన కార్యదర్శి కోరట్ల ప్రసాదు, పందిరి శ్రీనివాసరెడ్డి, రాంబాబు, కృష్ణయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**అనంతగిరి డిసెంబర్ 27 ప్రభాత వార్త:** భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ ఒక నిజాయితీగల నాయకుడిని కోల్పోయిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు.అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఆర్థిక శాఖ మంత్రిగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టించిన ఘనత మన్మోహన్ సింగ్ అని ఆయన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,బుర్ర పుల్లారెడ్డి,బాబు నాయక్,గుర్రం వెంకటరెడ్డి,చుండూరి వెంకటేశ్వర్లు,దేగ కొండయ్య,ఈదుల కృష్ణయ్య, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, నెల్లూరి వినయ్,బోడిపూడి సత్య నారాయణ, కిరణ్ రెడ్డి,కంటూ వేణు,ధరావత్ సైదులు,కనగాల వీరయ్య, నాగేంద్రబాబు, ఆకారపు నరేంద్ర,గద్దె రామారావు,కీతా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

కోదాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవే టి రామారావు లు అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.బి.ఐ గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా 2004 నుంచి 2014 వరకు భారత దేశ ప్రధానిగా సుదీర్ఘ కాలం సేవలు అందించారని, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, జాతీయ ఆరోగ్య మిషన్ వంటి పథకాలను చేపట్టి దేశ ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. దేశంలో అనేక



సంస్కరణలు తీసుకువచ్చి దేశ అభివృద్ధికి నిరంతర కృషి చేశారని వారి సేవలను స్మరించారు.ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ సర్పంచ్ పారాసీతయ్య,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పిడతల శ్రీను,కాంపాటి శ్రీను, దేగ శ్రీధర్ కౌన్సిలర్లు కోటిరెడ్డి, గంధం యాదగిరి, షాబుద్దీన్, నిరంజన్ రెడ్డి, కర్రీ సుబ్బారావు, పెండెం వెంకటేశ్వర్లు, బాగ్దాద్, భాజాన్, దాదావలి,సిలివేరు వెంకటేశ్వర్లు,రాంబాబు, ముస్తఫా, మునీర్, జహీర్,దేవమణి, మోహన్ రావు, గోపి పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం



**నడిగూడెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త** మన్మోహన్ సింగ్ లేని లోటు భారత దేశానికి తీరని లోటు , ఆయన సేవలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకట రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన 2004 నుండి 2014 వరకు భారతదేశం యొక్క ప్రధానమంత్రిగా సేవచేసిన ఆయన భారతదేశం ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను కుదుటపరిచి ఎంతో కీలకమైన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్య క్రమం లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లు గుండు శ్రీను, పందిరి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ మొక్క భిక్షపతి, బాణాల నాగరాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షు లు మహేందర్, కాసాని వెంకన్న, పల్లపు శ్రీను, మోలానా, గోపి నాద్, నరసయ్య, కాసాని బిక్షం, నాగరాజు, శ్రీరాముల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు అర్హులైన లబ్ధిదారులకు దక్కేలా చూడాలి

**మునగాల డిసెంబర్ 27 ప్రభాతవార్త** ఇందిరమ్మ ఇల్లు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని టిడిపి నాయకులు చల్ల గురవయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం మండల పరిధిలోని బరాకత్ గూడెం గ్రామానికి 13 ఎకరా లలో ఇందిరమ్మ కాలనీ ఏర్పడిందని, ఆనాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అసలైన లబ్ధిదారులకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక్కొక్కరు మూడు నాలుగు ఐదు ప్లాట్లను ఆక్రమించుకున్నారని అన్నారు. నిరుపేదలకు చెందాల్సిన ఇందిరమ్మ ఇల్లు ఇళ్ల స్థలాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల రూపాయలకు అమ్ముకొని నిరుపేదలకు అన్యాయం చేశారని, ప్రస్తుత ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్నందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని వారికి ఇల్లు కట్టుకునేందుకు లబ్ధిదారుల ను పారదర్శకంగా గుర్తించి వారికి సొంత ఇంటి కల నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డిపల్లి బుచ్చిబాబు మలుగూరి ప్రదీప్ కుమార్ లంజపల్లి వెంకటేశ్వర్లు జల్లేపల్లి శ్రీకాంత్ కుమ్మరి వెంకన్న బి గురవయ్య తదితరులు పాల్గొన్నారు

# దుప్పట్లు, ఆర్థిక సాయం అందజేత

**చిట్యాల, డిసెంబర్ 27, ప్రభాతవార్త** పట్టణానికి చెందిన జిట్టా నరసమ్మ జ్ఞాపకార్థంగా ఆమె కుమారులు జిట్ట చిన్నస్వామి, జిట్టా దుర్గేష్, స్వప్న జస్విక శుక్రవారం నార్కట్పల్లిలోని ఆదరణ వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు ఆర్థిక సహాయంతో పాటు, పండ్లను, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోకల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




# సర్వేలో సర్వర్ సమస్య

నడిగూడెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

లబ్ధిదారుల ఎంపికలో భాగంగా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుంది. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి అధికారులు విచారణ చేస్తున్నారు. వివరాలను నమోదు చేసుకునే క్రమంలో సర్వర్ సమస్య ఏర్పడడంతో వివరాలు నమోదు కావడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వర్ మోరాయించటంతో పూర్తిస్థాయిలో సర్వే చేయలేకపోతున్నారు. ప్రతిరోజు పది ఇల్లు సర్వే చేయగానే సర్వర్ ఓపెన్ కావడం లేదు. సతాయిస్తుండడంతో నిర్ణయించిన గడువులోపు సర్వే పూర్తవుతుందని నమ్మకం లేదు. ఈనెల 22 వరకు అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలో 40 శాతం మేరకే సర్వే పూర్తయింది. ఒకవైపు పంచాయతీ కార్యదర్శులు మరోవైపు ఉపాధి హామీ సిబ్బంది సర్వే చేస్తున్నారు. మున్సి పాలిటీలలో వార్డు అధికారి సర్వే చేస్తున్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 గృహాలు మొదటి దశలోప్రభుత్వము కేటాయించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయించిన సమయంలో సర్వే పూర్తి చేయాలని అనుకున్నప్పటికీ సర్వర్ మోరాయిస్తుండటంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. దీంతో సర్వే చేసే సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. గడువు పెంచాలని కోరుతున్నారు.

# కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలి

నడిగూడెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న 12000 రూపాయలు వెంటనే అందజేయాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమైందన్నారు. గ్రామసభలు నిర్వహించి అర్హులైన ఎంపిక చేసి వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల పథకాన్ని అమలు చేయాలన్నారు. గ్రామాల్లో కూలీలకు పనులు లేక వలసలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కూలీ పనిపై ఆధారపడిన వారి పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. వారి ఇబ్బందులను గుర్తించి వెంటనే 12 వేల రూపాయల పథకాన్ని అమలుపరచాలన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**మునగాల డిసెంబర్ 27 ప్రభాతవార్త** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో దేశ మాజీ ప్రధానమంత్రి,దివంగత నే తడాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్ అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు అని. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన. తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందిస్తూ. గ్రామీణ ప్రాంతంలో పేద కూలీల కోసం ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించారు అన్నారు.పేదవాడి అభ్యున్నతి కోసం రూపొందిన విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలతో పాటు,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషించి మన రాష్ట్ర కళను సాకారం చేసిన దార్శనికుడు మన్మోహన్ సింగ్ అని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలక నరేందర్ రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, వేనేపల్లి వీరబాబు, కాసర్ల బోస్, కాలే సామిల్, చింతకాయల ఉపేందర్, గన్నా నర్సింహారావు, పనస శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 27, (ప్రభాతవార్త) :*





ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, భారతదేశ 14వ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ తీవ్ర అస్వస్థతతో ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతిచెందడం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ చిట్యాల మండలంలోని వెలిమినేడు, ఉరుమడ్ల గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి వైపు పరుగులు పెట్టించిన ఆర్థిక శిల్పి మన్మోహన్ సింగ్ అని అన్నారు. సుధీర్ఘ కాలం ప్రధాన మంత్రిగా ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంతో పాటు ఉపాధి హామీ పథకం, ఆర్టీఐ వంటి చట్టాలను చేసి ప్రభుత్వ పాలనలో దేశానికి సుపరిపాలన అందించారని కొనియాడారు. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. వెలిమినేడులో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నర్సింహా గౌడ్, పాలకేంద్రం చైర్మన్ మారగోని యాదయ్య, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం మాజీ చైర్మన్ గోలి గణేష్ నాయకులు దేశబోయిన మల్లేష్, గోలి శంకరయ్య, కూరాకుల సురేష్, చింతకింది వెంకటేష్, గోలి భిక్షమయ్య, గోలి మహేష్, మంకాల నరేందర్, మంకాల లింగస్వామి, గోలి నరేష్, అరూరి పాండు, వట్టిపెల్లి మల్లేష్, ముదుపు యాదిరెడ్డి, నాతి కాటమయ్య, నాతి భిక్షమయ్య, మంకాల శ్రీను, పంది భాస్కర్, మంకాల భిక్షం, మంకాల నర్సింహా, నాతి శ్రీను, ఆకుల నరేష్, అనుమోజు బ్రహ్మాచారి, ఉరుమడ్లలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్దన్, ఉద్యమ నాయకులు జనపాల శ్రీను, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, మర్రి రమేష్, గుత్తా రవీందర్ రెడ్డి, పోలగోని శంకర్, అనంతుల శంకర్, రూపని భిక్షం, చెరుకు యాదమ్మ, మర్రి అశోక్, మర్రి సత్తయ్య, పాకాల బాలరాజు, వేముల లింగయ్య, పాకాల అయిలయ్య నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## అఖిల భారత పెన్షనర్స్ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

*నకిరేకల్ ప్రభాత వార్త డిసెంబర్ 27*




నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్డు నందు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వారి అఖిల భారత పెన్షనర్స్ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## సామాజిక వాదుల సమావేశం

*పెద్దవూర, డిసెంబర్ 27 (ప్రభాతవార్త):*



మండల కేంద్రంలో జాతీయ నాయకుల విగ్రహాల కూడలిలో విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో సామాజిక వాదుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంటులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌సా అనుచితంగా అంబేద్కర్ గురించి మాట్లాడిన సన్నివేశాలు ఈ దేశంలో ఉన్నటు వంటి సామాజిక వాదులందరూ కూడా చేసినారు. నిండు పార్లమెంటులో సభ్యులందరిని మీరెందుకు అంబేద్కర్ అంబేద్కర్ అని జపం చేస్తున్నారు. అతని పేరుని అని ఈ జపాన్ని దేవునిపై చేస్తే వచ్చే ఏడు జన్మలు మీరు సుఖసంతోషాలతో ఉంటారని అంబేద్కర్‌ను అవమానపర్చిన అమిత్‌షా వెంటనే హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని సామాజిక వాదులందూరు కూడా ఈ దేశం మొత ం నిరసన గల వినిపిస్తున్నారు. ఆయను ఇంత వరకు అమిత్‌షా క్షమాపణ గాని పదవికి రాజీనామా గాని చేయకపోవడం చాలా దారుణమన్నారు. ఈ సమావేశంలో సామాజిక కార్యకర్త తగరం శ్రీను, విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపకులు పులిమాల కృష్ణారావు, మాదిగ ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు అడెపు నాగార్జున, మాదిగ విగ్రహాల కమిటీ నాయకులు సీనియర్ కుక్కమూడి ముత్యాలు, తరి పెద్ద నాగయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు విగ్రహాల కమిటీ తరి రామకృష్ణ, పరమేష్, పులిమాల ఆంజనేయులు, పెరిక నాగయ్య, పోతూరు సైదులు, మేదరి ఈదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు విజయవంతం చేయాలి

*డిండి, డిసెంబర్ 27, (ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 28,29,30 తేదీలలో జరిగే టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యాభి మానులు పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్ష, కార్య దర్శులు జి. రామారావు, యన్.పవన్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు శుక్రవారం అందుకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు.

## భూపాల్ రెడ్డిని పరామర్శించిన ఉషయ్య

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త*

జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యల్లారెడ్డిగూడెం మాజీ ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి అమ్మమ్మ అనారోగ్యంతో అకాల మరణ ం చెందారు ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.శుక్రవారం ఆమె పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో పల్లె నరేందర్ రెడ్డి, వడ్డె శ్రీనివాస్ రెడ్డి, వడ్డె రవీందర్ రెడ్డి, ఇల్లందుల కిట్టు, చిక్కుల శివ, మేడి శ్రీను, రేగట్టె సతీష్ , సూర అశోక్, సంద్యాల మధుసుధన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాలు, పోరాటాల చరిత్ర ఎర్ర జెండాదే

*చిట్యాల రూరల్, డిసెంబర్ 27, (ప్రభాతవార్త :*




పోరాటాలు, త్యాగాల చరిత్ర కలిగిన సీపీఐ బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొడిగె సైదులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా.. శుక్రవారం చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆ పార్టీ గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం అధ్యక్షతన ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరైన మాట్లాడారు. సోషలిస్టు విప్లవ ప్రభావంతో 1925 డిసెంబరులో కాన్పూర్లో జరిగిన మహాసభల్లో సీపీఐ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం పోరాటాలు చేసే పార్టీ సీపీఐ అని పేర్కొన్నారు. ఓట్లు, సీట్ల కోసం పార్టీ పని చేయలేదని, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసమే పని చేస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గట్టేందుకు పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. నిరంతరం పేద ప్రజల పక్షాన సీపీఐ పోరాడుతూ వారి హక్కుల రక్షణ కోసం పాటుపడుతుందన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సీపీఐతో న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 30న నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో జరిగే పార్టీ శత వార్షికోత్సవం బహిరంగసభకు పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థి, నిరుద్యోగ, మేధావులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. అంతకుముందు పార్టీ జెండాను గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ గ్రామశాఖ సహాయ కార్యదర్శి కేతరాజు అంజయ్య, సీనియర్ నాయకులు బొడిగె బక్కశెట్టి, బొబ్బల శంకర్ రెడ్డి, దుబ్బ విగ్నేశ్వర్, సీమ అంజయ్య, రత్నం లింగస్వామి, జిల్లా లింగస్వామి, పానుగుల్ల శివ, కాసర్ల శంకర్, బొడిగె లింగస్వామి, రెడపాక లింగస్వామి, సీమ వెంకటేశం, బొడిగె గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త*




అమిత్‌షా పార్లమెంటులో అంబేద్కర్‌పై మాట్లాడిన మాటలను ప్రధాని మోడీ సమర్ధించడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమేనని అన్నారు సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి .శుక్రవారం మడలంలోని యల్లారెడ్డి గూడెం గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు.ముందుగా మాజి ప్రధాని మన్మోహన్ సింగ్, మెరుగు పెద్దులు,మండలంలో అమరులైన అమరవీరులకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ఆయనను వెంటనే మంత్ర ఇపదవి నుండి బర్తరఫ్ చేయాలని అన్నారు.ఫెడల్ స్పూర్తికి విరుద్ధమయిన ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని పార్లమెంటులో ఓటింగ్ పరంగా తిప్పి కొట్టడం జరిగిందని ,అదే విధంగా జెమిలి ఎన్నికల విధానం రావడం వల్ల అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కూలిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు.అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ఈ నెల 30న అన్ని మండల, మున్సిపాలిటీ పట్టణ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్నప్పటికీ ఇచ్చిన హామీల ప్రకారం 6 గ్యారంటీలను ఎక్కడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.త్వరితగతిన అన్ని హామీలనను పూర్తి చేయాలని లేదంటే ప్రజల పక్షాన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టులో నీళ్ళు ఉండాలంటే డిండి ఎత్తిపోతల పథకం నీళ్ళు నిల్వ ఉండాలని, ఉదయ సముద్రం ప్రాజెక్టు ద్వారా 800 గ్రామాలకు త్రాగు నీరు అందించవలసిన అవసరం ఉన్నందున ఇప్పుడు ఉన్న రెండు పంపులు సరిపోవని, అదనంగా మరో పంపును ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, మండల కమిటి సభ్యులు కుమ్మరి శంకర్, దండు రవి, కట్ట రామచంద్రం, భగవంత రెడ్డి, ముప్పిడి సత్యం, బొల్లెద్దు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభిరామునికి ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 27 (ప్రభాతవార్త*

మండలంలోని మాండ్ర కక్కిరేణి శివారులో కొలువైఉన్న స్వర్ణగిరి శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి ఆంజనేయ మాలాధరులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధా నార్చకులు ఉత్తరపల్లి మణికంఠాచార్యులు, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మల ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాభి షేకములు, నూతన పట్టు వస్త్రాలంకరణ, అష్టోత్తర శతనామావళి పూజా ర్చనలు ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.కార్యక్రమంలో పారోహితులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు, గురుస్వాములు మల్లెబోయిన వెంకటేశ్వర్లు, గురుజ వీరాస్వామి, గుండె దుర్గయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మాజి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి






..సిఐటియు

**మర్రిగూడ,డిసెంబర్27,ప్రభాతవార్త:** మర్రిగూడ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం టోకెన్ సమ్మెలో పాల్గొన్నారు.ముందుగా మాజి ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నటు వంటి గ్రామపంచాయతీ కార్మికులను గుర్తించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ,రెండవ పిఆర్‌సి పరిధిలో గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని,జివో నెంబర్ 60ప్రకారం వేతనాలు ఇవ్వాలని,కేటగిరీవారిగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిదంగా జివో నెంబర్ 51 సవరించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో సమ్మె ప్రారంభించి ఫిబ్రవరిలో ప్రారంభించే అసెంబ్లీ సమావేశాల్లో కార్మికులకు వేతనాలు ఇవ్వాలని అన్నారు.అదేవిదంగా కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించా లని, సంక్షేమ పథకాలు అందించాలని,తదితర డిమాండ్‌లతో సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నీలకంఠం రాములు ,చేతివృత్తిదారుల సంఘం మండల నాయకులు సల్వోజు రామలింగాచారి, తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియర్ మండల కార్యదర్శి ఊరుపక్క లింగయ్య,పోలెపల్లి రాములు, నల్లవెల్లి యాదయ్య,నక్క నరసింహ, మైలారం నరసింహ, రమావత్ రాజు నాయక్, ఒట్టెపెల్లి సాయి,నరసింహ,ఏరుకొండ లచ్చయ్యయ,మాడుగుల శీను, సిలివేరు మహేష్,ఒంపు ముత్తమ్మ,ఎడ్ల రమణ,కలకొండ సుజాత, ఊరు పక్క వెంకటయ్య,పూలె అంజమ్మ, ఐతపాక పద్మ,గ్యార దుర్గమ్మ,కవిత, పార్వతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సేవలు చిరస్మరణీయం



**చండూరు,డిసెంబర్27,ప్రభాతవార్త:**
భారత మాజి ప్రధాని ఆర్థికవేత్తగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ అన్నారు.చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్,మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం ఆధ్వర్యం లో మాజి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పరమపదించిన సందర్భంగా శుక్రవారం స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. అనతరం ఒక నిముషం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,నల్లగొండ ట్రస్మా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, మంచు కొండ సంజయ్,మాజి సర్పంచ్ మల్లేశ్,సాపిడి రాములు, గండు వెంకట్‌గౌడ్, చొప్పరి వెంకన్న, ఇరిగి రాజు,నెర్లకంటి రవి, నాతాల విష్ణువర్ధన్‌రెడ్డి, కట్ట భిక్షం,మేకల సాగర్‌రెడ్డి, కల్మికొండ మల్లేష్; సోము లింగస్వామి,కురుపాటి శేఖర్,రామ్మూర్తి,భూతరాజు దశరథ, గండూరి జనార్థన్, కల్లెట్ల మారయ్య, పన్నాల లింగయ్య,బెల్లంకొండ శేఖర్,చొప్పరి రాజు, చంద్రశేఖర్, అహ్మద్, మాస కృష్ణ,ఇరిగి వెంకటేశం,శ్రీను,కర్నాటి సైదులు, గంటేకంపు అశోక్, బుషిపాక శంకర్,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మన్మోహన్‌సింగ్ చేసిన సేవలకు మరణం లేదు

...కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి

**మునుగోడు,డిసెంబర్27,ప్రభాతవార్త:**
భారతదేశానికి మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ విశిష్ట సేవలు అందించారని ,ఆయనకు మరణంలేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు గాదెపాక అంజయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.ఆర్థికవేత్తగా,ఆర్బిఐ గవర్నర్‌గా,దేశ ఆర్థికశాఖ మంత్రిగా అనేక సేవలు అందించారని కొనియాడారు.దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సందర్భంలో తన ఆలోచనావిధానంతో అనేక సంస్క రణలు చేపట్టి దేశాన్ని కాపాడారన్నారు.కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు



అందించి రెండు సార్లు భారత ప్రధాని అయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపలిల్లి సైదులు,పోలగోని సత్యం, జాజుల అంజయ్యగౌడ్, వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి,పాలకూరి యాదయ్య, మిర్యాల వెంకన్న, బూడిద లింగయ్య,జాల వెంకన్న, బోయపర్తి లింగయ్య, కుంభం చెన్నారెడ్డి, మాదగోని రాజేష్,పందుల నరసింహ,ముచ్చపోతుల శ్రీనివాస్,సాగర్ల లింగస్వామి, ఎండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళులు

...కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చండూరురూరల్,డిసెంబర్27,ప్రభాతవార్త:**
మండలంలోని కొండాపురం గ్రామంలో భారత మాజి ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి గ్రామశాఖ సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు గుణగంటి సత్తయ్య ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుణగంటి సత్తయ్య మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు పేదలకు ఉపయోగపడే పథకాలను తీసుకొచ్చారని,పేదలు దేశంలో పస్తులు ఉండవద్దనే ఉద్దేశంతో పనికి ఆహార పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు.ఈ పథకాన్ని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రారంభించారని ,వీరికి తెలుగు రాష్ట్రాలలో విడదీయలేని అనుబంధం ఉందని అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు పెద్ద పాత్ర ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి సైదులు,దొంతగాని శ్రీను, అయితగోని వెంకన్న,కర్నాటి శ్రీశైలం,గడ్డం శంకర్, నరసింహ, విష్ణు,పాపయ్య,గ్రామ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు ఉచిత కృత్రిమ గర్భదారణ క్యాంపు

..పశుసంవర్ధకశాఖ




**మర్రిగూడ,డిసెంబర్27,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామంలో జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పశువులకు ఉచిత కృత్రిమ గర్భదారణ క్యాంపు నిర్వహించారు.ఇందులో భాగంగా ఎదకురాని ఆవులు,గేదెలకు ఉచిత చికిత్స వైద్యశిభిరం నిర్వహించి మందులు సరఫరా చేశారు.ఫెర్టిలిటీ క్యాంపులో భాగంగా ఇంతకుముందు ఉచిత కృత్రిమ గర్భదారణ చేసిన ఆవులు,గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ పి.సురేందర్,సూపర్వైజర్ ప్రసాద్,గోపాలమిత్రులు నరేష్,సుధాకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇరిగి నాగార్జున మృతి పార్టీకి లోటు

..మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి,డిసెంబర్27,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఇరిగి నాగార్జున మృతి పార్టీకి తీరని లోటని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శుక్రవారం వింజమూరు గ్రామంలో నాగార్జున మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట దండేకర్ ప్రసాద్, ఆరెకంటి రాధాకృష్ణ, ఆరేకంటి జంగయ్య,రమావత్ బిచ్యానాయక్, కోటేష్, మురళి, విజయ్,తదితరులు ఉన్నారు.

## మాజి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కాంగ్రెస్ ఘన నివాళి

**మర్రిగూడ,డిసెంబర్27,ప్రభాతవార్త:**



మాజి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌కు మర్రిగూడ మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు.మర్రిగూడ చౌరస్తాలో స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహంవద్ద ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన భారత ఆర్థికవేత్తగా,కూలీలకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని నలుమూలల ప్రారంభించిన ఘనుడుగా పలువురు పేర్కొన్నారు. అదేవిదంగా మర్రిగూడ మండలంలోని తిరుగండ్లపల్లి, ఎరుగండ్ల పల్లి గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు మాజి ప్రధాని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# సంస్కరణల సాధకుడికి ఘన నివాళి

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి బాధాకరం
### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 27** భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణం చాలా బాధాకరం అన్ని నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్నారు, శుక్రవారం నాడు నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ నందు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళు లర్పించారు.. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశ మాజీ ప్రధాని, డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశంలో అత్యంత గౌరవనీయులైన నేతల్లో ఒకరని పేర్కొన్నారు.గొప్ప ఆర్థిక శాస్త్రవేత్తగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. 2004 నుంచి 2014 వరకు రెండు పదవీ కాలాల్లో భారత ప్రధాన మంత్రిగా విశిష్ట సేవలందించారని తెలిపారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభం సమయంలోనూ ఆయన ఆర్థిక నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టాయని తెలిపారు. అలాంటి మహనీయున్ని దేశం ఈరోజు కోల్పోయిందని వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు






## దేశాభివృద్ధికి కృషి చేసిన మహానాయకుడు మన్మోహన్ సింగ్

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త*



క్లిష్ట సమయాల్లో దేశ ఆర్థిక స్థితిని గాడిలో పెట్టి దేశాభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన మహానాయకుని మృతి దేశానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.ఆయన హఠాన్మ రణం చెందడం ఎంతో బాధాకరమని వారు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.దేశాభివృద్ధికి ఆయన అనుసరించిన మార్గం ప్రతి రాజకీయ నాయకునికి అనుసరణీయమని అన్నారు.కార్యక్రమంలో మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, మాజి ఎంపిటిసిలే పాశం శ్రీనివాస్ రెడ్డి, రాధారపు భిక్షపతి,రేగట్టె నవీన్ రెడ్డి, శివ, గొలుసుల చందు, విజయ్ సింహా, నాగరాజు, చల్లా సతీష్ కుమార్,కోటయ్య, జికె, శివ,భిక్షపతి, సంపత్, మాదాసు నరసింహా, శేఖర్ రెడ్డి, చందు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డా.మన్మోహన్ సింగ్ మరణం దేశానికి ,కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు

### దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నకిరేకల్ ప్రభాత వార్త డిసెంబర్ 27** ఈ రోజు చారిత్రాత్మకమైన ఎన్నో పథకాలు మన్మోహన్ హయాంలోనే రూపుదిద్దుకున్నాయి జాతీయ ఉపాధి హామీ పథకం ఆయన హయాంలోనే పురుడుపోసుకుంది అలాగే విద్యా హక్కు చట్టం సమాచార హక్కు చట్టం లోక్పాల్ లోకాయుక్త చట్టం జాతీయ ఆహార భద్రత చట్టం ఆధార్ కార్డు వివిధ పథకాల్లో లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ పథకం వంటి విధానాలు ఆయన సర్కారే మొదటిసారిగా అమలు చేసింది మన్మోహన్ చూడటానికి ఎంతో సౌమ్యంగా కనిపించేవారు కానీ ఆయన చేసే విమర్శలు మాత్రం చాలా వేడిగా ఉండేవి ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించిన డిమానిటైజేషన్ అతిపెద్ద నిర్వహణ వైఫల్యం ఆయన ఘాటుగా విమర్శించేవారు అలాగే జీఎస్టీ విధానం ఎకానమీకి తగిలిన అతి పెద్ద దెబ్బ అని తప్పు పట్టేవారు ప్రధానిగా మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర కళా సహకారం అయింది... అలాంటి గొప్ప నాయకుడు అయిన డా. మన్మోహన్ సింగ్ గారి మరణం ఈ దేశానికి తీరనిలోటు. అటువంటి గొప్ప నేతను కోల్పోవటం చాలా బాధాకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నదైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా నాయ కులు మామిడికాయల నాగయ్య,నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంటేపాక యాదగిరి, చనగోని రాజశేఖర్ గౌడ్,పందిరి సతీష్, వంటేపాక నక్షత్,లీదీ యూసుఫ్,గుండ్లపల్లి గౌతమ్ ,సురేష్, వంటేపాక శ్రీనివాస్, మాచర్లసంపత్ నకిరేకంటి మధు, చేరుపల్లి సైదులు, సాయి, శేఖర్, మురళి, కిరణ్,ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

*చిట్యాల, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల కు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జరిపే టోకెన్ సమ్మె సందర్భంగా కనకదుర్గ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించి, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, గ్రీన్ చాలన్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి ,ఇన్సూరెన్స్ సౌకర్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి శ్రీను, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మహంకాల బాలమ్మ, వలిగొండ లింగయ్య, సిరిపంగి యాదయ్య, నందిపాటి గణేష్, మేడి వసంత, మహంకాళి సత్తెమ్మ ,గుర్రం లింగస్వామి, బొడ్డుపల్లి నరసింహ, వడ్డేపల్లి సువర్ణ తదితరులు ఉన్నారు.

## నేడు టెండర్ కమ్ బహిరంగ వేలం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వివిధ హెచ్-1, ఎల్ -1 వేలము హక్కులను నేడు ఉదయం దేవాదాయ ధార్మాదాయ శాఖ అధికారి పర్యవేక్షణలో గట్టుపైన మహామండపం నందు టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.ముందుగా హెచ్-1 వేలము హక్కులకు బహిరంగ వేలం అనంతరం సీల్డు టెండర్లు, ఎల్-1 హక్కులకు కేవలం సల్డు టెండర్లు మాత్రమే నిర్వహిస్తామని తెలిపారు.టెండర్లలో పాల్గొనుటకు ఆసక్తి కలవారు కార్యాలయంలో సంప్రదించాలని, టెండర్లను బాక్సులో నిక్షిప్తం చేసిన రోజునే సాయంత్రం తెరుస్తామని అన్నారు.మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళల్లో చరవాణి 9100023701, 9491000701 లపై సంప్రదించాలని కోరారు.

## ఆర్థిక సహాయం అందచేత

*చిట్యాల, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



మున్సిపాలిటిలోని 10వ వార్డ్ కు చెందిన కొసనం యాదగిరి ఇటీవల అనారోగ్యం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు వేముల వీరేశం పది వేల రూపాయల ఆర్థిక సహాయం పంపించారు. స్థానిక నాయకులు యాదగిరి కుటుంబ సభ్యులకు శుక్రవారం నగదును అంద చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పట్టణ అధ్యక్షులు జడల మల్లయ్య, కనకదుర్గమ్మ ఆలయ చైర్మన్ మారగోని అంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఎద్దుల పూరి కృష్ణ, బెల్లి సత్తయ్య, ఏర్పుల పరమేష్, సిలువేరు శేఖర్, బొబ్బలి రామ్ రెడ్డి, కుక్కల మోహన్, దేశపాక రాజేష్, కొసనం అశోక్, గంట శ్రీనివాస్, రెముడాల నరసింహ, దాసరి వెంకన్న, ఎడ్ల మాలింగం, గుంటూర్ శ్రీనివాస్ చారి తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులకు అండగా ఉంటా

*చిట్యాల, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



మున్సిపాలిటీకి చెందిన ఎస్కే నాగూర్ వలి పశ్చిమబెంగాల్లో జరుగుతున్న వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. క్రీడాకారులకు అండగా ఉండటం కోసం ఎంఎల్ఏ వేముల వీరేశం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా ప్రధనకార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఎద్దులపురి కృష్ణ, బొబ్బలి రామిరెడ్డి, కుక్కల మోహన్, దాసరి వెంకన్న, దేశపాక రాజేష్, రేముడాల మధు తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలి



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త** వచ్చే నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని, అందరూ సుఖ సంతోషాలతో తులతూగాలని కోరుతూ అనేక మంది ఆర్తులకు ఆపన్నహస్తాన్ని అందించి, విద్యా, వైద్య సహాయసహకారాలను అందించి ము ందుకు సాగుతున్న నార్కట్‌పల్లికి చెందిన నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.జి.లింగం గౌడ్ కోరుకున్నారు.శుక్రవారం శ్రీశైలంలో సమాజ శ్రేస్సును కాంక్షిస్తూ రుద్ర హోమం, చండి యాగం, లక్షపుష్పాభిషేకం క్రతువులను వేదపండితులు రామశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి స్వామి వారిస్పర్శ దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తేరటుపల్లి హనుమంతు దంపతులు తదితరులు పాల్గొన్నారు.




# జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ..కనీసవేతనం 26వేలు నిర్ణయించాలి

### ....నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి,డిసెంబర్27,ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,కనీస వేతనం 26వేలుగా నిర్ణయించాలని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ వర్కర్స్ సిఐటియు టోకెన్ సమ్మె సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మెలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికలముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, అందుకు సపరేట్‌గా గ్రాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదబీమా,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అసెంబ్లీ సమావేశాల్లో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీకార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పలు సేవలు అందిస్తున్న కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు




చూస్తుందని,వారికి కనీస వేతనం అమలు చేసి న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పల్లెటి హరికృష్ణ, ఉపాధ్యక్షులు గాదెపాక మరియమ్మ,ప్రధానకార్యదర్శి నాగిళ్ల ఎల్లయ్య, సహాయ కార్యదర్శి అబ్మన బోయిన వెంకటయ్య, కోశాధికారి గంటపాక రవి,కొమ్ము గణేష్, తుమ్మలపల్లి జయపాల్‌రెడ్డి, ఏదుళ్ల వెంకటయ్య, గుండు అరుణ ,జిమ్మిలాల్, వంగూరి యాదగిరి, శ్రీశైలం, మండల కమిటీ సభ్యులు ఏపూరి ఎల్లయ్య, రాపోతు నాగరాజు, రోశయ్య, లక్ష్మయ్య, సైదమ్మ, సులోచన, ఈరమ్మ, సిఐటి మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

---

# వర్గీకరణ సాధన కొరకు మాదిగలు మౌనం వీడి మహా పోరాటం చేయాలి

### పట్టణంలో టీటీడీ కళ్యాణ మండపంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



**దేవరకొండ, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** పట్టణంలో టీటీడీ కళ్యాణ మండపం లో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీలు, ఉద్యోగ ,ప్రజా సంఘాలు, అడ్వకేట్స్, మేధావులు, యువకుల, ఆధ్వర్యంలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధన కొరకు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించారు. మాదిగలు మౌనం వీడి మహా పోరాటం చేయకుంటే భవిష్యత్తు అంధకారంగా మారుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం జనవరి 5న మరో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించాలని, జనవరి చివరి వారంలో దక్షిణ తెలంగాణ జిల్లాల మాదిగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి మాదిగలు పార్టీలకు అతీతంగా, సంఘాలకు అతీతంగా, రాష్ట్రంలో మేధావులు, నాయకులు, విద్యావంతులు , యువకులు, విద్యార్థులు పాల్గొన నున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సమావేశంలో కంబాలపల్లి వెంకటయ్య, ముదిగొండ ఎల్లేష్, మాతంగి శ్రీను, వసుకుల కృష్ణయ్య, పోతేం సహదేవు, ఎర్ర కృష్ణ, ఎర్ర యాదగిరి, వివిఆర్, ఎర్ర నగేష్ , పేర్ల మహేష్ , పేర్వాల వెంకటయ్య, కొండ్రపల్లి రమేష్ , మద్దిమడుగు రవి, అంకురి శివ, బర్పటి వెంకటయ్య, కొండ్రపల్లి నగేష్ , పగిడిమర్రి యాదగిరి, ముడి శ్రీను, కొమ్ము వెంకట్ , మద్దిమడుగు సాయి, వెంకటయ్య, నాగిళ్ల అంజి, యాదగిరి, శ్రీరాములు, కర్ణయ్య, ఈశ్వర్ , రమేష్ ‘దోరులు పాల్గొన్నారు,

---

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ...జెర్రిపోతుల ధనుంజయ

**చండూరు,డిసెంబర్27,ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 26వేలుగా నిర్ణయించాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయతీ వర్కర్స్ సిఐటియు టోకెన్ సమ్మె సందర్భంగా చండూరు మండల కేంద్రంలో సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికలముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, అందుకు సపరేట్‌గా గ్రాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రమాదబీమా,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అసెంబ్లీ సమావేశాల్లో గ్రామపంచాయతీ కార్మికుల



సమస్యలపై చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీకార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పలు సేవలు అందిస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్‌లు ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల సైదులు, యూనియన్ మండల కార్యదర్శి నాంపల్లి శంకర్ నాయకులు పుష్పలత, భిక్షమయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, లక్ష్మయ్య, మహేందర్, లింగయ్య, కలమ్మ,అంజమ్మ,ఏర్పుల సత్తయ్యయ, కురుమూర్తి, కృష్ణయ్య భిక్షమయ్య, సాలయ్య,శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

---

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు

*కట్టంగూర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి చెందడం పట్ల కట్టంగూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా, ఆర్థికవేత్తగా ఎన్నో సంస్కరణలు చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసిలు సుంకరబోయిన నర్సింహా, మాద యాదగిరి, మాజీ ఎంపీపీ రెడ్డిపెల్లి వెంకటమ్మసాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, మాజీ ఎంపీటీసీలు గట్టిగొర్ల సత్తయ్య, అయితగోని నరసింహా గౌడ్ కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శివశంకర్, బుచ్చాల వెంకన్న గౌడ్, కానుగు లింగయ్య, ముక్కామల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, కొంపెల్లి యాదయ్యగౌడ్, మర్రి రాజారత్నం, బొడ్డుపెల్లి సైదులు, ఊట్కూరు శ్రీను, ఐతగోని సైదులుగౌడ్, చేరుకు నరసింహా, చెరుకు శ్రీను, ఐతగోని మల్లికార్జున్ గౌడ్, చెవుగోని వెంకన్నగౌడ్, మైనం అంబేద్కర్ పాల్గొన్నారు.



---

# దైవభక్తితోనే మానసిక ప్రశాంతత

*కట్టంగూర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలని దైవభక్తితోనే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాజీ జెడ్పిటిసిలు సుకరబోయిన నరసింహ, మాద యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్ లు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీనియర్ జర్నలిస్టు గండమల్ల ఎల్లయ్య గృహంలో జరిగిన ఎల్లమ్మ, ఉప్పలమ్మ పండుగ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, మాజీ ఎంపీటీసీ అయితగోని నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, బుచ్చాల వెంకన్న గౌడ్, కానుగు లింగయ్య, ముక్కామల శేఖర్, కొంపెల్లి యాదయ్యగౌడ్, మర్రి, రాజా రత్నం, బొడ్డుపెల్లి సైదులు, ఊట్కూరు శ్రీను, ఐతగోని సైదులు గౌడ్, చేరుకు నరసింహ, చెరుకు శ్రీను, చెవుగోని వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

# క్రియాశీలక సభ్యత్వం పొందినవారికే పార్టీలో గుర్తింపు

### ...శివర్ల రమేష్‌యాదవ్



**చింతపల్లి,డిసెంబర్27,ప్రభాతవార్త:** పార్టీలో కనీసం 25 సభత్వాలు చేసి క్రీయాశీలక సభ్యత్వం పొందితేనే గ్రామబూత్ స్థాయినుండి రాష్ట్ర బాధ్యతలకు అర్హుడు అనే విషయాన్ని కార్యకర్తలు గుర్తుంచుకోవాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్‌యాదవ్ అన్నారు.శుక్రవారం తీదేడు గ్రామంలో 48,49 బిజెపి బూతు అధ్యక్షులుగా బొడ్డ సతీష్, శివర్ల ప్రవీణ్ యాదవ్‌లకు నియామక పత్రాన్ని మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు ధరణిపతి రమణారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు అందజేసి మాట్లాడుతూ పార్టీలో కనీసం 25 సభత్వాలు చేసి క్రీయాశీలక సభ్యత్వం పొందితేనే గ్రామ బూత్ స్థాయినుండి రాష్ట్ర బాధ్యతలకు అర్హుడు అనే విషయాన్ని కార్యకర్తలు గుర్తుంచుకోవాలని అన్నారు.మండలంలోని సీనియర్ నాయకులు, మాజి ప్రజా ప్రతినిధులు క్రియాశీలక సభ్యత్వం పొందాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో గజ్జ అభినవ్ గౌడ్,ఐతగోని శివ,తదితరులు పాల్గొన్నారు.

# పూజా కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్



**కట్టంగూర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త** మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గండమల్ల యల్లయ్య గృహంలో జరిగిన ఎల్లమ్మ, ఉప్పలమ్మ పండుగ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు.

## దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి.

**మోత్కూర్ డిసెంబర్ 27 ప్రభాతవార్త**

దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా, అంబేద్కర్ పై అనుచిత వాఖ్యలు చేసి, విద్వేషాలకు కారణమైన అమిత్ షా ను వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేసారు. మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో, అమిత్ షా వాఖ్యాలను ఖండిస్తూ, ఆయన దిష్టి బొమ్మ దహనం చేసి, నిరసన తెలపడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.... హిందుత్వ బావజాలాన్ని ప్రజల్లో నింపే దానికోసం, ఇప్పుడు దేశానికి ఈ రాజ్యాంగం పనికిరాదని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చెయ్యాలనే కుట్రలో భాగంగానే అమిత్ షా, భారత రాజ్యాంగ నిర్మాతను కించపరిచే లా, దేశప్రజలను అవమానించే లా, పార్లమెంట్ లో నిస్సిగ్గుగా మాట్లాడారని విమర్శించ్చారు. అంబేద్కర్ అనాడే మనుధర్మ సంస్కృతిని వ్యతిరేకించి ఇది అమలు జరిగితే, అణగారిన వర్గాల స్థితిగతులు మరింత దయనియంగా మారుతాయని, ప్రజలను మేల్కొల్పడం కోసం, తాను స్వయంగా మనుసంస్కృతిని తాగులబెట్టాడని అన్నారు. దీన్ని జీర్నించుకోలేని ఆర్ ఎస్ ఎస్, బీజేపీ, అంబేద్కర్ అన్నా, ఆయన రచించిన భారత రాజ్యాంగం అన్నా, గిట్టడం లేదని, హిందుత్వ బావజాలాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్ళేందుకు వీలు కావడం లేదని, కుట్రబుద్దితో ఇలాంటి వాఖ్యలు చేసి, విద్వేషాలకు కారకుడైన అమిత్ షా, తన పదవికి రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.




## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా కళశాభిషేకం

**భువనగిరి రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

పట్టణ కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం 1246 కలశాలతో స్వామివారికి భక్తుల స్వహస్తాలతో స్వామివారికి సహస్ర కళశాభిషేకం బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ ప్రధాన తాంత్రికర్యులు దివ్య కరకమలములచే, వేద బ్రాహ్మణుల మంత్రో చ్ఛరణ లతో అత్యంత వైభవోపేతంగా మండల పూజలు ముగింపు కార్యక్రమంలో భాగంగా శ్రీ సుదర్శన హోమం పూర్ణాహుతి, ధ్వజ అవరోహణము, మైసి సంవారము, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అయిత రాములు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ,భువనగిరి మున్సిపల్ చైర్మన్ మాజీ చైర్మన్లు మంచాల ప్రభాకర్ , పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాయ దశరథ కౌన్సిలర్ రత్నపురం బలరాం, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బుక్క శ్రీనివాస్ , బెల్దే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం, గురు స్వామి కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని,చీకటిమల్ల రాములు గురుస్వామి,పాలకుర్తి వేణుమాధవ్ , అయితే శ్రీనివాస, మంచుకొండ వినోద్, పసుపు నూరి నాగభూషణం, గాద శ్రీనివాస్, చింత రవి, రావుల శ్రీధర్,చందా మహేందర్ గుప్తా, కొడిత్యాల నాగరాజు, తన్నీరు శ్రీనివాస, జిల్లా వెంకటరమణ,ఎర్రం రాజు, పోకల సోమన్న,జీడిగం లక్ష్మయ్య. సుగ్గల చంద్రశేఖర్, ఇరుకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

**బీబీనగర్ డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్ల టోకెన్ సమ్మె ప్రారంభించుకొని గ్రామపంచాయతీ వర్కర్లతో కలసి మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల్ల గణపత్ రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాసు మాట్లాడుతూ శనివారం జరగబోయే కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా ను గ్రామపంచాయతీ కార్మికులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి, వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికులు నిత్యం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి, ప్రజల ఆరోగ్యాన్ని, గ్రామాలను కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేసి, పదవీ విరమణ అయినవారికి 10 లక్షల రూపాయల సౌకర్యం కల్పించి, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బహుళ పని విధానం జీవో నంబర్ 51 ని సవరించాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల మెడపై ఉరితాడులా మారిన మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 9500 కనీస వేతనంగా నిర్ణయించి అమలు చేస్తుంటే ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన పదవీకాలం గడిచిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు.వెంటనే ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చర్చించి, నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్, గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షులు పాశం బాలయ్య, సిల్వర్ రమేష్, నాయకులు భూమనోల్ల పోచయ్య, బానోత్ గోవింద్, మునిగళ్ళస్వామి, ఊట్ల లింగమ్మ, పొట్టశోభ, వెంకటమ్మ, జంగమ్మ, లక్ష్మీ, అండమ్మ యాదమ్మ, కిష్టమ్మ, నాగమణి, పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే కుంభం ను కలిసిన మొగిలిపాక గ్రామస్తులు

**వలిగొండ డిసెంబర్ 27 ప్రభాతవార్త:**

భువనగిరి శాసనసభ్యులు కుంభం. అనిల్ కుమార్ రెడ్డిని మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని, గ్రామ ప్రజల మన్ననలు పొందాలని, గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముద్దసాని. రామచంద్రారెడ్డి, మండల కోర్ కమిటీ సభ్యుడు మామిడి.సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు. ఎల్లయ్య, నాయకులు యాస.అంజిరెడ్డి, ముద్దసాని. నవీన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## పలు రైళ్లు ఆపాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి

**రామన్నపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

రామన్నపేటలో డెమో, నారాయణాద్రి రైళ్ళను ఆపాలని శుక్రవారం రామన్నపేట ప్రయాణికులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా



కలిసి వినతి పత్రం అందజేశారు. రామన్నపేటలో డెమో, నారాయణాద్రి రైళ్లను ఆపాలని వినతిపత్రంలో కోరారు. ఎందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని రైళ్ల ఆపే విధంగా కృషి చేస్తానని తెలిపినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దామెర అంజయ్య, బందారపు కృష్ణ, రేవల్లి విజయ్ కుమార్, మల్లేష్, శ్రీకాంత్, నారాయణ, పరుశురాం పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం

**రామన్నపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

రామన్నపేట మండల కేంద్రంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్



ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదాస్ పృధ్వీ రాజ్, వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాసర్, జిల్లా వెంకటేశం, కొత్త పెళ్లి అబ్రహంకుమార్, ఎండి బషీర్ దౌల, పూస బాల నరసయ్య, పెద్దగోని వెంకటేశం, మహమ్మద్ అక్రం, మోటే రమేష్, కోట సుధాకర్, రాపోలు రాజశేఖర్, గురుకు శివ, సంగిశెట్టి సుదర్శన్, మోటే మహేష్, మొహమ్మద్ రిజ్వాన్, మహమ్మద్ అజార్, రాజు, కక్కిరేణి రవీందర్, మీర్జా ఖదీర్ బేగ్, మహమ్మద్ జానీ, పాల్గొన్నారు.

## ఎండిఓ కార్యాలయం ముందు నిరసన

**గుండాల, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

మల్టీమల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కోరుతూ గురువారం ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన గ్రామపంచాయతీ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు .మల్టీపర్పస్ విధానం రద్దు చేస్తూ కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ,పెండింగులో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు నిరసన తెలియజేశారు. అనంతరం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిర ,సూదగాని రామచంద్రు, పరశురాములు, గిరిబాబు ,యాదయ్య, మల్లయ్య, పరశురాములు తదితరులు ఉన్నారు



## అస్తమించిన ఆర్థికవేత్త కు ఘనమైన నివాళి

*మాడుగులపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

13 వ భారతదేశ ప్రధానిగా దేశానికి సేవలందించిన మన్మోహన్ మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని, పి వి నరసింహా రావు ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్థిక మంత్రి గా, ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అని, ఆర్ బి ఐ గవర్నర్ గా, ఆర్థిక మంత్రి గా, ఆర్థిక వేత్త గా, సౌమ్యుడిగా, దేశాన్ని సమస్యల సుడిగుండం నుండి గట్టెంకించిన గొప్ప ఆర్థికవేత్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని,వారి చిత్రపటానికి నివళులర్పించిన. మాడుగులపల్లి మండల మాజీ (జెడ్పి టీ సి ) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుల్లెం ల సైదులు కొనియాడారు.

## మాజీ ప్రధానమంత్రి కి ఘనమైన నివాళి

*వేములపల్లి , డిసెంబర్ 27 ప్రభాతవార్త*



13 వ భారతదేశ ప్రధానిగా దేశానికి సేవలందించిన మన్మోహన్ మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని, పి వి నరసింహా రావు ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్థిక మంత్రి గా, ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అని, ఆర్ బి ఐ గవర్నర్ గా, ఆర్థిక మంత్రి గా, ఆర్థిక వేత్త గా, సౌమ్యుడిగా, దేశాన్ని సమస్యల సుడిగుండం నుండి గట్టెంకించిన గొప్ప ఆర్థికవేత్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని,వారి చిత్రపటానికి నివళులర్పించిన. వేములపల్లి మండల ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్ విళీగే। రాష్ట్ర నాయకులు బొంగర్ల వినోద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలే నాగేశ్వర్రావు చల్లబట్ల శ్రీనివాస్ రెడ్డి దైద గిరి పగడాల వెంకన్న నార్లకంటి సుధాకర్ పుట్టల శ్రీనివాస్ పుట్టల సుధాకర్ మైనారిటీ నాయకులు ఫసి మునీర్ సోయల్ మహిమద్ నవీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలి

*మేళ్లచెరువు డిసెంబర్ 27 ప్రభాతవార్త*



మండలంలోని రేవూరు గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాలను ఎంపి వో మహ్మద్ అబ్దుల్ ఫరీద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపివో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో కార్యదర్శులంతా ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, త్వరలో పూర్తి చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ దరఖాస్తుదారుల కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త*

భారతదేశ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ దేశానికి చేసిన మరువలేనివని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శియరగాని నాగన్నగౌడ్‌లు అన్నారు. శు క్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణానికి సంతాపం తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడిగా, రెండుసార్లు ప్రధాన మంత్రిగా పని చేసిన గొప్ప నాయకుడు మన్మోహన్‌సింగ్ అన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేనివని తెలుపుతూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, సాముల శివారెడ్డి, పోతుల జ్ఞానయ్య, అజీజ్‌పాషా, గూడెపు శ్రీనివాస్, సింగారపు సైదులు, జక్కుల మల్లయ్య, పాశం రామరాజు, ముశం సత్యనారాయణ, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, జక్కుల వీరయ్య, మేళ్లచెరువు ముక్కంటి, పాశం కోటమ్మ, సత్యావతి, తేజావత్ రాజునాయక్, కోలపూడి డేవిడ్, బొడ్డు గోవిందరావు, జగన్, శీలం వీరయ్య, చిన్నం శ్రీనివా సరావు, కోడి ఉపేందర్ యాదవ్, అనిఫ్, గంజి శివ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా కీర్తి

*మిర్యాలగూడ, డిసెంబర్ 27 ప్రభాతవార్త*



ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా మిర్యాలగూడకు చెందిన కీర్తి నియమితులైనట్లు శుక్రవారం తెలిపారు. ఇటీవల సిద్దిపేటలో జరిగిన సంఘం 43వ రాష్ట్ర మహాసభలలో తలుపురి కీర్తిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఏబివిపి టౌన్ గర్ల్స్ కమిటి ఇంచార్జిగా,జాయింట్ సెక్రటరీగా కీర్తి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంచుతూవారి సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తానన్నారు.

## శ్రీరామ మందిరంకు మైక్ సెట్ బహుకరణ

### - దాతలకు సన్మానం

*మేళ్లచెరువు డిసెంబర్ 27 ప్రభాతవార్త*



స్థానిక శ్రీరామ మందిరంలో శుక్రవారం స్థానిక భక్తులు కర్నాటి పెద వెంకటరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు రూ.41 వేల విలువ గల మైక్ సెట్‌ను ఆలయమునకు బహుకరించారు. దాతలను ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. 12వ రోజు తిరుప్పావై పాశుర పఠన పారాయణములు, అభిషేకములు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ నక్క కొండారెడ్డి, కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, కర్నాటి చంద్రశేఖరరెడ్డి, అనంత, అక్షర తన్మయ, అజయ్ గౌత అన్విక, చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, ఇరిగెల లక్షి శ్రీరామకృష్ణారెడ్డి, సోమిరెడ్డి వెంకటరెడ్డి, ముడెం వెంకటరెడ్డి, నాగెళ్ల నరి సింహారెడ్డి, కర్నాటి శంభిరెడ్డి, ఇరిగెల బ్రహ్మారెడ్డి, కాకునూరు వెంకటరెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జిపి కార్మికులకు న్యాయం చేయాలి

*మేళ్లచెరువు డిసెంబర్ 27 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల కార్మికులంతా ధర్నా, నిరసనల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు జిల్లా నాయకులు వట్టెపు సైదులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీల ఉద్యోగులందరినీ పరి మనెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఆర్‌సిపరిధిలో ఉంచాలని, మల్టీపర్పస్ వి ధానం రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమాల్లో మజూ రి వెంకటరెడ్డి, గుండు సైదులు, అశోక్, నరేష్, భావన ఆదినారాయణ, జనిగ వెంకటేశ్వర్లు, ఉప్పలమ్మ, కోటయ్య, శ్రీనివాస్, కిరణ్, సుధాకర్, భూలక్ష్మి, కుమారితోపాటు అన్ని గ్రామాల గ్రామ పంచాయితీల ఉద్యోగులు పాల్గొన్నారు.




# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆత్మ శాంతికి ప్రార్థనలు

### - ఉస్మానియా మజీద్‌లో ప్రార్ధనలు చేసిన ముస్లిం మైనార్టీ నాయకులు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని ఉస్మానియా మసీద్‌లో శుక్రవారం పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం పట్ల సంతాపం తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీ మాట్లాడుతూ భారత దే శంలో 1991లో పివి.ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్థిక సంస్కరణలతో దేశ ఆర్థికాభివృద్ధికి ఆర్థిక మంత్రిగా కృషి చేసిన వ్యక్తి మన్మోహన్‌సింగ్ అన్నారు. ఆయనభారతదేశానికి రెండు సార్లు ప్రధానమంత్రిగా పని చేసి దేశంలో ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, ఆధార్ కార్డు ఏర్పాటుతోపాటు ప్రత్యేక తెలంగాణరాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వంలో ముఖ్య భూమిక పోషించారని, ఆయన సేవలను కొనియాడారు. మన్మోహన్‌సింగ్ దేశానికి చేసిన కృషి ఎనలేనిదని, ఆయన మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మన్మోహన్‌సింగ్ కుటుంబ సభ్యులకు అల్లా ఆత్మస్థైర్యం ఇవ్వాలని వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రార్ధనల కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ నియోజకవర్గ చైర్మన్ షేక్ సైదామేస్త్రీ, నాయకులు ఎస్‌కె.జానీపాషా, మక్సూద్, మౌలానా మదార్‌సాబ్, గాలిబ్ సాబ్, ఇబ్రహీం, సోహెల్, ఇమ్రాన్, నసీర్, జావిద్, మజీద్, రజబ్ అలీ బాబా, సిరాజ్, మీరా,జలీల్, జానిమియా, మంజూర్ అహ్మద్, ఖాసిం తదితర ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ పోటీల విజేతలు సామరాజు, కోలా నాగేశ్వరరావు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని గోవిందపురంలో అంబేద్కర్ లయన్స్, మహాత్మా జ్యోతిరావు పూలే సంఘాల ఆధ్వర్యంలో రెండు రోజులపాటు బ్యాడి మ్మంటన్‌పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మొత్తం 22 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో సామరాజు టీమ్‌కు మొదటి బహుమతి, కోలా నాగేశ్వరరావు టీమ్‌కు రెండవ బహుమతి లభించగా శుక్రవారం ఆర్గనైజర్ బండి భాస్కర్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎస్‌ఐ చిలకబత్తిని ధనుంజయ్, కౌన్సిలర్ సౌజన్య, పాలడుగు ధనుంజయ్, అంపైర్ బాలబోయిన వినోద్‌కుమార్, గొర్రె వీరబాబు, జట్టి ప్రసాద్, విష్ణు, గొట్టెముక్కల శ్రీనివాస్, ఆసోదు శ్రీనివాస్, పాలడుగు శ్రావణ్, పత్తిపాటి ప్రసాద్, ఇట్టిమళ్ల మధు, బాపనపల్లి వేణు, మధు తదితరులు పాల్గొన్నారు.



# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

## .మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు దేశం ఏ నాటికి మరిచిపోదు.

*తిరుమలగిరి డిసెంబర్ 27 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత దేశ మాజీ ప్రధానమంత్రి, డాక్టర్. మన్మోహన్ సింగ్ గ చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్ అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికీ పని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ సింగ్ హయాంలోనే ప్రారంభించారు. తెలిపారు పేదవాడి అభ్యున్నతి కోసం రూపొందిన విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత



చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలతో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషించి మన రాష్ట్ర కళను సాకారం చేసిన దార్శనికుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్ మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్ భాస్కర్. జితేందర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూలా అశోక్ రెడ్డి సంకపల్లి కొండల్ రెడ్డి. రాపాక సోమేష్ వంశీ నాయిని కృష్ణ ప్రజాప్రతినిధులు భూత్ ఇన్చార్జులు వార్డు ఇన్చార్యులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయిలో విజేతగా నిలవాలి

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*

గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడాపోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. పిల్లలమర్రిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైదానంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా నుండి ఎంపికైన కబడ్డీ క్రీడాకారులకు కొప్పుల వేణారెడ్డి మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఫోటో లోగోతో కూడిన టీ షర్ట్స్ అందించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. స్వతహాగా



ఫుట్‌బాల్ క్రీడాకారుడైన సీఎం రేవంత్‌రెడ్డి క్రీడలను, క్రీడాకారుల ను ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూని వర్సిటీని సైతం ఏర్పాటు చేయబోతున్నారన్నారు. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు నిలయమైన సూర్యాపేట జిల్లా ఎంతో మంది క్రీడల ద్వారా ఉద్యోగ అవశాశాలు పొందారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో సత్తాచాటాలన్నారు

# ఘనంగా లక్ష కుంకుమార్చన

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*

జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గత 12 రోజులుగా నిర్వహిస్తున్న ధనుర్మాస వ్రత మహోత్సవములలో భాగంగా శుక్రవారం ఉదయం భక్తులందరూ కలిసి సామూహిక లక్ష కుంకుమార్చన నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు భక్తులచే అమ్మవారికి అష్టోత్తర నామాలు జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి మంగళ నిరాజనాలు పలుకుతూ మహాలక్ష్మీ నమోస్తుతే.... అంటూ స్తుతించారు. ప్రతిరోజు ప్రతి ఇంట్లో అమ్మవారిని ఎలా ఆరాధించాలో తెలియచేస్తూ పూజలు జరిపింప చేశారు మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని అర్చించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అండాల్ గోష్టి మహిళా భక్త బృందం



చక్కటి సేవలు అందించారు. పూజ అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందజేశారు. అర్చకులు సంకర్షణాచార్యులు శ్రీహరి ఆచార్యులు ఫణికుమార్ ఆచార్యులు హరిచరణ్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రెడ్ హౌస్)లో భారత దేశ మాజీ ప్రధానమంత్రి, డాక్టర్. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్ అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికీ పని కల్పిస్తున్న



ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ సింగ్ హయాంలోనే ప్రారంభించారు. పేదవాడి అభ్యున్నతి కోసం రూపొందిన విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలతో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషించి మన రాష్ట్ర కళను సాకారం చేసిన దార్శనికుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారు అని గుర్తుచేశారు.

# ఐ ఎన్ టి యు సి బలోపేతానికి కృషి చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

తెలంగాణ రాష్ట్ర క్యాబ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐఎన్టీయూసి అనుబంధం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ఆత్మకూర్.ఎస్ మండలం మక్తాకొత్తగూడెం గ్రామానికి చెందిన కాసాని పాపయ్యగౌడ్ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు యరగాని నాగన్న ఉత్తర్వులు జారీ చేయగా పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసి బలోపేతానికి క్యాబ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ పాటు పడాలన్నారు. అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయడంతో పాటు వివిధ రంగాల కార్మికులను ఐఎన్టీయూసిలోకి ఆహ్వానించి సంఘ పటిష్టకు పాటుపడాలన్నారు. డ్రైవర్లను, వర్కర్లను అందరిని కలుపుకొని యూనియన్ను అభివృద్ధి చేసుకోవాలన్నారు. కష్టపడే వారికి కాంగ్రెస్ పార్టీలో తప్పకుండా గుర్తింపు వస్తుందని భవిష్యత్తులో ఐఎన్టీయూసి నుంచి బలమైన నాయకులుగా ఎదిగి గెలిచే అవకాశమున్న వారికి స్థానిక సంస్థల్లో అవకాశం కల్పిస్తామన్నారు. నూతనంగా నియామకమైన తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా కాసాని పాపయ్యగౌడ్, ఉపాధ్యక్షులు ముజ్జు భాయ్, జంగం మహేష్, జనరల్ సెక్రటరి గౌస్ పాషా, కోశాదికారి బడుగుల చంద్రశేఖర్ యాదవ్, జాయింట్ సెక్రటరి కప్పల ఉపేందర్, ప్రచార కార్యదర్శి కోడి సైదులు, కార్యవర్గ సభ్యులుగా పసునూరి అజయౌడ్, కట్కూరి కరుణాకర్రెడ్డి, ఎస్.డి.హబీబ్, నవీ.. మొండికత్తి వెంకన్నలకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సూర్యాపేట వార్త

# శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

*తిరుమలగిరి డిసెంబర్ 27 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలోని గణేష్ ఆలయంలో అయ్యప్ప స్వాములు 4 8 రోజులు అయ్యప్ప మాలతీసుకుని దీక్ష చేసి శుక్రవారం నాడు ఇరుముడి తట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు కంచర్ల శేఖర్ గురుస్వామి ఇరుముడి కట్టి కట్టినారు శబరి యాత్రకు బయలుదేరిన వారిలో నవీన్ గురుస్వామి ఆధ్వర్యంలో నలిన్ నాగేష్ వెంకన్న శ్రీనివాస్ మరో 15 మంది పాములు బయలుదేరారు కార్యక్రమానికి ముందుగా ఆలయ పూజారి కిరణ్ శాస్త్రి ఆధ్వర్యంలో గణేష్ హోమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

*.. నూతనకల్... డిసెంబర్ 27 ప్రభాతవార్త..*



. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల రూపకర్తగా రిజర్వ్ బ్యాంక్ గవర్నర్గా ఆర్థిక మంత్రిగా భారత దేశ ప్రధానిగా విశిష్ట సేవలందించిన మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని అన్నారు నివాళులర్పించిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య. సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు నాయకులు దరిపెల్లి వీరన్న రాజ బహుదూర్ రెడ్డి భూ రెడ్డి సంజీవరెడ్డి చురుకంటి చంద్రారెడ్డి జటంగి గణేష్ బద్దం ప్రశాంత్ సజ్జన్ నాయక్ ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ బంటు బద్రి అబ్బాస్ అలీ సామా ఉపేందర్ బోల్కా సైదుల్ నెల్లుట్ల మహేష్ మురళి మల్లయ్య గణేష్ తదితరులు నివాళులర్పించారు

# పెయింటింగ్ వర్క్ లో పని చేసే ప్రతి కార్మికుడు లేబర్ కార్డు తీసుకోవాలి.

*.. నూతనకల్... డిసెంబర్ 27 ప్రభాతవార్త.*

. పెయింటింగ్ వర్క్ లో పనిచేసే ప్రతి కార్మికుడు లేబర్ కార్డు తప్పకుండా తీసుకోవాలని పెయింటింగ్ యూనియన్ మండల అధ్యక్షుడు వీరమల్ల యాదగిరి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కార్మికులు అనుకోకుండా ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబానికి లేబర్ కార్డు బాసటగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పోలేపాక శీను ఇరుగు మధుకర్ మల్సూర్ నరేష్ సైదులు శీను లియాకర్ తదితరులు పాల్గొన్నారు



## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

. ప్రభుత్వ విప్


*తుర్కపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పదములో ముందుండి నడిపిన దూరదృష్టి కలిగిన నాయకుడని ,ఆయన కేంద్ర మంత్రిగా దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్ ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, మాజీ సర్పంచ్ సోమొల్ల వెంకటేష్, టౌన్ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి నాయకులు ఎలగల రాజయ్య, బాలు యాదవ్, గడ్డమీది నిఖిల్, పసుల సత్యనారాయణ, మోహన్ బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారుఫోటో రైట్ అప్ 02 తుర్కపల్లి నివాళులర్పిస్తున్న దృశ్యం మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ప్రభుత్వ విప్ తుర్కపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవా ర్తమాజీ భారత ప్రధాని



మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పదములో ముందుండి నడిపిన దూరదృష్టి కలిగిన నాయకుడని ,ఆయన కేంద్ర మంత్రిగా దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్ ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, మాజీ సర్పంచ్ సోమొల్ల వెంకటేష్, టౌన్ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, నాయకులు ఎలగల రాజయ్య, బాలు యాదవ్, డొంకని వెంకటేష్ ,గడ్డమీది నిఖిల్, ఎలగల వెంకటేశ్వర్లు, పసుల సత్యనారాయణ, మోహన్ బాబు, సముద్రాల వెంకటేష్ ,పాముల రాజు గౌడ్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త



## ఘనంగా సిపిఐ 100 సంవత్సరాల వేడుకలు

*తుర్కపల్లి ,డిసెంబర్ 27 ప్రభాతవార*



తుర్కపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ 100 సంవత్సరాల వేడుకలను మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్న సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు కలకుంట్ల సత్యనారాయణ గౌడ్ ,వల్లపు భగవంతు ,కాశ బోయిన పెద్దలు, కసిర బోయిన బక్కులు, చిన్నారి కైలాసం చిన్నారి పెంటయ్య చందేపల్లి కాశయ్య, బానోతు యాదమ్మ, దొంకని మల్లయ్య, బొట్టు భూమయ్య, నాగారం అంజయ్య, బుజ్జిక మైపాల్, కుమార్, తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరవధిక సమ్మెతో విద్యార్థులకు విద్యావ్యవస్థకు నష్టం

### ప్రభుత్వం వేగంగా స్పందించకపోతే తీర్చని అనర్థాలు

*రాజాపేట , డిసెంబర్ 27 ప్రభాతవార్త*

విద్యాశాఖలో కొనసాగుతున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె దీక్షపై పాలకులు ఇప్పటికైనా స్పందించాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకు, విద్యా వ్యవస్థకు నష్టం కలుగుతున్న ఈ దీక్షతో ఇప్పటికైనా స్పందన లేకపోతే తీర్చని నష్టాలు జరిగే ప్రమాదముంది. గత 18 రోజులుగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరవధిక దీక్షలు కొనసాగిస్తున్నారు. ఈ విషయం శాసనసభలో, శాసనమండలిలో పలువురు లేవనెత్తి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. అయినప్పటికీ మూడు వారాలు కావస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. విద్య వ్యవస్థలో అతి ముఖ్య ఘట్టమైన పరీక్షల సమయం సమీపిస్తున్న సందర్భంలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల విధుల బహిష్కరణ విద్యార్థులకుతీరని నష్టం కలిగించే ప్రమాదం ఉంది. విద్య వ్యవస్థలో ముఖ్యమైన పనులను చేపడుతూ ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరుస్తూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు విద్యావ్యవస్థకు వెన్నెముకలా పని చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు కోరుతున్న న్యాయమైన కోరికలను వెంటనే తీర్చాల్సిన అవసరం ఉంది. మధ్యాహ్న భోజనం బిల్లులు, నెలవారి డాటా ఎంట్రీ, మధ్యాహ్న భోజనానికి అవసరమైన బియ్యం వివరాల ఎంట్రీ, విద్యార్థుల వివరాలు, యు డైస్ ఎంట్రీ లాంటి అనేక ముఖ్యమైన పనులనుసర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపడతారు. విద్యావ్యవస్థలో అతి కీలకమైన పాత్ర పోషిస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు లేనిదే ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేని పరిస్థితి ఉన్నప్పటికీ చాలీచాలని వేతనాలతో వెట్టి చాకిరి చేయిస్తూ వారి డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల విద్యావ్యవస్థపై ప్రభుత్వానికి సదభిప్రాయం ఉందా లేదా అన్నట్లుగా అనుమానం వస్తుందని పలు పార్టీల నాయకులు వ్యక్తం చేస్తూ వారి సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ న్యాయం జరిగే వరకూ వెంట ఉంటామని చెబుతున్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీని నిలబెట్టుకోవాలి

*రాజపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల నిరసన కార్యక్రమాలలో భాగముగా నర్సాపురం తాజా మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి తీరా ప్రభుత్వం ఏర్పాటు చేశాక హామీలను అన్నిటిని తుంగలో తొక్కి కాలయాపన చేస్తున్నారన్నారు . టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సొంత నిధులు వెచ్చించి గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు తీవ్రంగా కష్టపడితే. అధికారంలోకి రాగానే పెండింగ్లో ఉన్న బిల్లును చెల్లిస్తా అని చెప్పి మాట తప్పిన రేవంత్ ప్రభుత్వానికి ఓ మహాత్మా గాంధీ రేవంత్ రెడ్డి కి పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని మహాత్మా గాంధీ ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బూరుగు భాగ్యమ్మ మానవత్ దేవి రాములు నాయక్, పంబ కర్ణాకర్ ఈ కార్యక్రమానికి సంఘీభాముగా మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ సంధిలా భాస్కర్ గౌడ్ ఎమ్మ భాస్కర్. బెడద వీరేశం ఉప్పలయ్య గౌడ్. గజ్జల రాజు. పంజాల వెంకటేష్ పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క ను కలిసిన ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్

*రాజాపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త*



..తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూర్య( సీతక్క) ని ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్య క్షులు ఇంజ నరేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసీ ఆలేరు నియోజకవర్గానికి ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య కి మంత్రి పదవి రావాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారని వివరిం చారు. అత్యధిక నిధులు ఆలేరు నియోజకవర్గానికి కేటాయించాలని విన్నవించారు. సీతక్క మంత్రి పదవి, నిధుల విషయంలో సాను కూలం గా స్పందించారని నరేష్ చెప్పారు.

## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

*రాజపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

భారత మాజీ ప్రధాని మోనమునిగా ఆర్థిక శాస్త్రవేత్తగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా దేశానికి విశేష సేవలు అందించి రెండు పర్యాయాలు ప్రధానిగా చెరగని ముద్ర వేసుకొని అందరి మన్నలను పొంది ఆర్థిక తత్వవేత్తగా గుర్తింపు పొంది ప్రధానమంత్రి పదవికి వన్నెతెచ్చిన గొప్ప దూరదృష్టి కలిగిన నేతను కోల్పోవడం నిజంగా దురదృష్టకరమని, తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ ఆనాడు కెసిఆర్ కి అనేక సందర్భాలలో తోడ్పాటు అందించి తెలంగాణ రాష్ట్ర సాధనలో మన్మోహన్ సింగ్ పాత్ర కూడా చెరగని అధ్యాయమని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. శుక్రవారం రాజపేటలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అరుదైన రాజకీయ నాయకులలో మన్మోహన్ సింగ్ ఒకరని, భారతదేశంలో విశిష్ట వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని మండల పార్టీ అధ్యక్షులు తిరుమలేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగొని ఉప్పలయ్య, రాజపేట పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిదే వీరేశం, నర్సాపురం మాజీ సర్పంచి నాగిర్తి గోపి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ సందెల వెంకటేష్,గజ్జల రాజు, రాములు నాయక్, బూర్గు భాగ్యమ్మ, ఏమ్మా భాస్కర్, పంప కరుణాకర్ పంజాల వెంకటేష్, పాల్గొన్నారు.



## సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలి


*ఆలేరు డిసెంబర్ 27 ప్రభాతవార్త*



సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బక్క రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పి సంవత్సరం అవుతున్నప్పటికీ ఇంతవరకు చెల్లించకపోవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో గ్రామపంచాయతీ అభివృద్ధికి చేసిన పనులకు పెండింగ్ బిల్లులు వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచులు ,ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, కోటగిరి పాండరి, బాకీ రామ్ చంద్రయ్య, ఒంగాల శ్రీశైలం పాల్గొన్నారు

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటు

*ఆలేరు డిసెంబర్ 27 ప్రభాతవార*



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు ఎం ఏ ఏజాజ్, కొండరాజు వెంకటేశ్వరరాజు అన్నారు. శుక్రవారం ఆలేరు ఇందిరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మాజీ ప్రధాని మన్మోహాన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడు ముదిగొండ శ్రీకాంత్, విజయ్ కుమార్, జైనొద్దీన్, నీలం వెంకట స్వామి, ఎగ్గిడి శ్రీశైలం, పోరళ్ళ సతీష్, ఆలేటి అనిల్ మన్నే సంతోష్, మల్లెల శ్రీకాంత్ అంగిడి ఆంజనేయులు శికలం శ్రీనివాస్ కుళ్ళ నర్సింహాలు కాసుల భాస్కర్ నరేష్, సుధాకర్ మల్లేష్, ప్రకాష్ రాజు బండి శ్రీను క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# ఏజీపీగా సమర్ధవంతంగా సేవలు అందించాలి

## సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త*

: ఏజీపీగా సమర్ధవంతంగా పనిచేసి ఉత్తమ సేవలు అందించి ఆ పదవికి వన్నె తేవాలని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ పేర్కొన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు సహాయ ప్రభుత్వ న్యాయవాది ( అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) గా శ్రీనివాసుల రేణుక ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం ఆమె హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ ని కలిసి బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు గా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలపై ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి నూతన ఏజిపి కృషి చేయాల్సిందిగా కోరారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా దాఖలైన కేసులలో సంబంధిత అధికారుల నుండి వెంటనే అందుకు సంబంధించిన విషయాలు, సమస్యలు తెలుసుకోవడం ద్వారా త్వరితగతిన కేసుల పరిష్కారానికి ఏజీపీ కృషి చేస్తారని ఆయన ఈ సందర్భంగా ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఏజీపీ రేణుక మాట్లాడుతూ ప్రభుత్వం తనపై అపారమైన నమ్మకాన్ని ఉంచి తనను ఏజీపీగా నియమించింద ని అట్టి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము కానివ్వనని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రివర్యులు



నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఆమె ఈ పదవిలో మూడు సంవత్సరాల పాటు కొనసాగనున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వివిధ ప్రభుత్వ శాఖలపై న్యాయస్థానంలో దాఖలయ్యే దావాలలో ప్రభుత్వం తరఫున ఆమె వాదించవలసి ఉంటుంది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేష న్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు రవి కుమార్, కాల్వ శ్రీనివాస రా వు, బుడిగ నరేష్, మోహన్, విజికె మూర్తి, ఎంఎస్ రాఘవ రావు, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, శంకర్ నాయక్, వెంకటేష్ నాయక్, మీసాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్27, ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డి మాండ్ చేశారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఒక్కరోజు టోకెన్ సమ్మె చేశారు . అనంతరం శీలం శ్రీను మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఏడాది పూర్తిఅయిందన్నారు. అయినా వారి సమస్యలు పరిష్కరించకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో తమ సమస్యలు పరిష్కరించాలని 34 రోజులు సమ్మె చేపట్టినప్పుడు ప్రతిపక్షంలోఉన్న కాంగ్రెస్ లీడర్లు జీపీ కార్మికుల డిమాండ్స్ న్యాయమైన వే నని అసెంబ్లీలో మాట్లాడారని గుర్తు చేసారు. జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని పాత కేటగిరీలు అన్నిటిని యధావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు . కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని కోరారు. డ్యూటిలో ఉండగా



ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ అసానిమియా, వెంకటరెడ్డి ,కస్తాల నాగరాజు, కొండలు ,ఎల్లమ్మ ,సరిత, శ్రీనివాస్ రెడ్డి , లింగం శీను, కనకయ్య ,శీలం సిద్దయ్య, అంజయ్య , కాటయ్య, పుల్లయ్య ,మట్టయ్య ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 27, ప్రభాత వార్త :*

ప్రధాన రహదారులపై మూలమలుపులు ప్రమాద స్థలాలు జరిగే చోట ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య గౌడ్ నేషనల్ హైవే తోపాటు పోలీసు అధికారులను శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గోపాలపురం నుండి బూరుగడ్డకు యూటర్న్ తీసుకునే ప్రాంతంలో వేగ నియంత్రణ, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణను అరిక ట్టాలన్నారు. ఇటీవల కాలంలో వేగ నియంత్రణ సూచిక బోర్డులు లేకపోవడంతో అనేక చోట్ల రహదారులపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని దీంతో యువకులు, ప్రయాణికులు ప్రాణాలు పోగొట్టుకోవాల్సి న పరిస్థితి ఏర్పడి ందన్నారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు చోరవ తీసుకుని జాతీయ రహదారిపై వేగనియంత్రణ సూచిక బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.



# రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ కు క్రీడాకారులు ఎంపిక

*చింతలపాలెం ( ప్రభాత వార్త) డిసెంబర్ 27:*

50 వ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ జనగాం జిల్లాలో ఈనెల 27వ తారీకు నుంచి 30వ తారీకు వరకు జరుగునున్న నేపథ్యంలో మండల కేంద్రానికి చెందిన జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు మాలావత్ రాముడు, బత్తుల రవితేజ, బాణావత్ సైదులు, షేక్ జావిద్ అను నలుగురు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక అయినా క్రీడా కారుల పట్ల గ్రామ ప్రజలు, క్లబ్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.



# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. డిసెంబర్ 27 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శుక్రవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# నేరేడుచర్ల వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎనిక

*నేరేడుచర్ల డిసెంబర్ 27 ప్రభాతవార్త*







నేరేడుచర్ల వాసవి క్లబ్ సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారునూతన అధ్య క్షులుగా ఈగ శ్రీనివాస్ రావ ు.ప్రధానకార్యదర్శి అయి తకృ ష్ణసుమంత్.కోశాధికారిగా నకిరకంటి వంశీకృష్ణ లు ఏకగ్రీవంగా ఎని ్నకయ్యారు, నూతన కార్యవర్గం ఎన్నిక పత్రాన్ని వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి కి అ ందజేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి లక్ష్మీ నరసింహారావు , ప్రధానకార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్ .జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్. గోళ్ళ సుధాకర్. మురారిశెట్టి రమేష్. కట్టమూరి మధు రాచకొండ రవికుమార్. చందా కిషన్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగ ఎన్నికైన కార్యవర్గాన్ని వాసవి క్లబ్. ఆర్యవైశ్య సంఘం నాయకులు సభ్యులు అభినందించారు

# చేనేత ఐక్యవేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు గా ముశం వేంకటేశ్వర్లు ఎన్నిక

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త*



: హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు ముశం వేంకటేశ్వర్లు చేనేత ఐక్యవేదిక సూర్యపేట జిల్లా కమిటి గౌరవ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ నా ్యరు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన చేనేత ఐక్యవేదిక జిల్లా కమిటీ సమావేశంలో నూతన చేనేత ఐక్యవేదిక కమిటిని రాష్ట్ర కమిటీ నాయకుల సమక్షంలో ఎన్నుకోగా కమిటీలో గౌరవ అధ్యక్షులు గా ముశం.వేంకటేశ్వ ర్లు ను ఎన్నుకున్నారు. ముశం వేంకటేశ్వర్లు చేనేత ఐక్యవేదిక అద్యక్షులు గా ఎంపిక కావడం పట్ల హుజూర్ నగర్ నియోజకర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం మార్కండేయ, కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు

# దేశంలో ఆర్థిక సంస్కరణల కు మన్మోహన్ సింగ్ మార్గదర్శి

### మన్మోహన్ సింగ్ చిత్రపటానికి గ్రామపంచాయతీ కార్మికుల ఘన నివాళులు

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్27, ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ మండల కేంద్రంలో ని ఎంపీడివో కార్యాలయం ఎదుట శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ అసానిమియా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల చేసి భారతదేశ ఆర్థికపరిస్థితులు మెరుగుపరిచి దేశ ప్రతిష్ట ను పెంచిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి , పొదిల నాగరాజు, షైక్ గౌస్ , కస్తాల నాగరాజు, కొండలు ,ఎల్లమ్మ ,సరిత, శ్రీనివాస్ రెడ్డి , శ్రీను, నాగేశ్వర రావు ,కనకయ్య ,శీలం సిద్దయ్య, అంజయ్య , కాటయ్య, పుల్లయ్య ,మట్టయ్య ,భూపాల్, తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

చౌటుప్పల్, డిసెంబర్, 27 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమౌతున్నాయని ప్రభుత్వ తీరును నిరసిస్తూ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు శుక్రవారం వంద మంది కార్మికులతో టోకెన్ సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎండి.పాషా, మండల కార్యదర్శి గుడ్డేటి పాపయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వం 34 రోజుల సమ్మె చేసిన వేతనాలతో పాటు పెంచిన వేతనాలను ఇప్పటి వరకు అమలు చేయకుండా కనీస వేతనాల చట్టానికి తూట్లు పొడుస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కనీసం రూ.26 వేల కనీస వేతనాన్ని అమలు చేసి జిఓ 51ని సవరించాలన్నారు. కార్మికులకు డ్రెస్సులు, చెప్పులు, కొబ్బరినూనెలను వెంటనే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్ చెక్క ప్రమీల, ఎర్ర పెంటమ్మ, జెర్రిపోతుల



నవ్య, బోయ అనసూయ, చంచల లక్ష్మమ్మ, సాల్వాది కమలమ్మ, పెడిమల రాములు, రామచంద్రం, గట్ట గణేష్, బజార్, అల్మాసిపేట శ్రీను, ఊదరి యాదయ్య, జిల్లా వెంకన్న, జంగయ్య, పద్మ, వినోద, భూతం నర్సింహా తదితరులున్నారు. దీక్షల అనంతరం మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.



# ఎంఆర్ షాదీఖానా భవన పున నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతి

చౌటుప్పల్, డిసెంబర్, 27 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని ఎంఆర్ షాదీఖానా పూర్తిగా శిధిలావస్థకు చేరుకుందని, వెంటనే నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని షాదీఖానా చైర్మన్ కరీం కోరారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, ప్రతినిధులు ఎజాస్‌పాషా, కమ్రొద్దీన్, జహీర్, శానూర్, ఇబ్రహీం తదితరులున్నారు.

# భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల దిగ్భ్రాంతి

చౌటుప్పల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అకాల మరణం యావత్ దేశానికి తీరనిలోటని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఆయన మృతి పట్ల స్థానిక రాజీవ్ స్మారక భవన్, ఆర్టీసి బస్టాండ్ ముందు జాతీయ రహదారి సెంటర్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆర్థికవేత్తగా, ఆర్‌బిఐ గవర్నర్‌గా, భారత ప్రధానిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎన్నికల ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, బ్లాక్, మండల, మున్సిపల్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, మాజీ వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, చెన్నగోని అంజయ్యగౌడ్, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాంశెట్టి శైలజ



భాస్కర్‌గుప్తా, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, పాశం సంజయ్‌బాబు, బొంగు జంగయ్యగౌడ్, గుడ్డేటి యాదగిరి, కొలను శ్రీనివాస్‌రెడ్డి, స్వప్న శ్రీకాంత్, బత్తుల శ్రీహరి, కేతరాజు అచ్చయ్య, యాదయ్య, సంతోష్, కంది భూపాల్‌రెడ్డి, పెద్దగోని రమేష్‌గౌడ్, చెరుకు లింగస్వామి, ఆవుల ఏసు, నర్సింహా, యాదయ్య, దేవేందర్‌రెడ్డి, జానీబాబు, ఊదరి నర్సింహా, అరుణ్, రఫీ, భిక్షపతి, మర్రి మల్లికార్జున్‌రెడ్డి, చింతల సాయిలు, వీరమల్ల సత్తయ్య, ఊడుగు రమేష్, శ్రీను తదితరులున్నారు.

# నరసింహ కుటుంబానికి ఆర్థిక సాయం

మోటకొండూర్ ప్రభాతవార్త

డిసెంబర్ 27మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన రంగు నర్సింహా ఇటీవల మృతి చెందగా శుక్రవారం పన్నాల మల్లారెడ్డి ఫౌండేషన్ చైర్మన్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి రంగు నరసింహ కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసాని కల్పిస్తూ ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు పల్ల జితేందర్ రెడ్డి, మండల కార్యదర్శి క్యాసగల మహేందర్, బూత్ అధ్యక్షులు మల్లం కృష్ణ, శిగ యాదగిరి, అలేటి నర్సిములు,కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్‌ఆర్ భూ సేకరణ శాస్త్రీయంగా చేపట్టాలని రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్‌కు వినతి

చౌటుప్పల్, డిసెంబర్, 27 ప్రభాతవార్త

ట్రిపుల్ ఆర్ భూ సేకరణ శాస్త్రీయంగా చేయడం లేదని, ఔటర్‌కు కేవలం 28 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపట్టడం వల్ల ఉత్తర భాగంలోని గజ్వేల్, భువనగిరి, చౌటుప్పల్ మున్సిపాలిటీలు రెండు, మూడుగా చీలిపోయి అభివృద్ధి కుంటుపడే ప్రమాదముందని భూ నిర్వాసితులు బిజెపి రాజ్యసభ సభ్యులు డా॥కెలక్ష్మణ్‌కు విన్నవించుకున్నారు. చౌటుప్పల్ ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహార్‌రెడ్డి ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం కలిసి విన్నవించారు. ఔటర్‌కు 40 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపడితే అభివృద్ధి మరింత జరుగుతుందన్నారు. హెచ్‌ఎండిఎ వెంచర్‌లో సైతం



ప్లాట్లు, పట్టణాల్లో నివాసాలను సైతం కోల్పోవడం జరుగుతుందన్నారు. వెంటనే ఈ విషయంపై ప్రత్యేక చొరవ తీసుకుని తగు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల ఐక్య వేదిక కన్వీనర్ చింతల దామోదర్‌రెడ్డి, నిర్వాసితులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, రాములుగౌడ్, చింతల ప్రభాకర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, ఏసిరెడ్డి దామోదర్‌రెడ్డి, జాల నర్సింహా, జాల వెంకటేశం, గుండెబోయిన గాలయ్య, వేణు, పంకర్ల యాదయ్య తదితరులున్నారు.

# మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు

మోటకొండూర్ ప్రభాత వార్త డిసెంబర్ 27

మండల కేంద్రంలో భారత దేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, టిడిపి నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేశారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ రంగయ్య, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, మాజీ ఎం పీ టి సి బాల్ద రామకృష్ణ, ఎలిమినేటి జంగారెడ్డి అనంతుల నవీన్ రెడ్డి,, వంగపల్లి మహేందర్ ,యువజన సంఘం ఉపాధ్యక్షులు జూకంటి మధు, భూమండ్ల శ్రీనివాస్, చంద్రమౌళి, గడ్డం వెంకటేష్, టి డి పి భువనగిరి పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు అనంతుల నరసింహారెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి మంగ శ్రీనివాస్, నాయకులు బొట్ల మంగపతి,తండా నారాయణ,ఎండి గాలిబ్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘాలతోనే పాడి రైతులకు లాభం

ఆలేరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

సహకార సంఘాలతోనే పాడి రైతులకు లాభం చేకూరుతుందని మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సురభి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో సంఘం అధ్యక్షుడు మామిడాల సోమయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాడి రైతులకు క్యాను ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా పాడి రైతులకు సరియైన గిట్టుబాటు ధర లభిస్తుందని వెన్న శాతం పాలకొలతల్లో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఉండదని అన్నారు. సహకార సంఘాల్లో మిగిలిన లాభం తిరిగి రైతులకే చెల్లిస్తారని అన్నారు ఇదే ప్రైవేట్ సంస్థల్లో లాభం ఒక వ్యక్తికి చెందుతుందని అన్నారు. పాడి రైతులందరూ సహకార సంఘాల్లోనే పాలు పోయాలని సూచించారు సురభి పాల ఉత్పత్తిదారుల సంఘంలో 30



మంది పాడి రైతులకు 10 లీటర్ల స్టీల్ క్యాను పంపిణీ చేసినట్లు తెలిపారు. సురభి పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన క్యాలెండర్ను సంఘం చైర్మన్ మామిడాల సోమయ్య ఆలేరు పాలసీతలీ కరణ కేంద్రం మేనేజర్ కృష్ణ చైతన్య కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సురభి పాల సంఘం డైరెక్టర్లు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు

# తుర్కపల్లి లో డ్రంక్ అండ్ డ్రైవ్

తుర్కపల్లి ,డిసెంబర్ 27 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఇనిస్పెక్టర్ ఎలగొండ కృష్ణ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను నిర్వహించారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపిన 10 మందిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. కేసు నమోదైన వారు కోర్టుకు వెళ్లి చాలు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు శ్రీధర్ రెడ్డి, నరేష్ కుమార్, అనిల్, కోటి, అశోక్, సైదులు, మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన గొంగడి దంపతులు

ఆలేరు డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఆలేరు మున్సిపాలిటీ ఆరవ వార్డు బహదూర్ పేట కమ్ము గూడెంకు చెందిన మాజీ ఎంపీటీసీ మదాని పుష్ప ఫిలిప్స్ కుమారుడు ప్రేమ్ వివాహానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, పిఎసిఎస్ చైర్మన్ మొగుల గాని మల్లేష్, డైరెక్టర్ బీసా కృష్ణంరాజు, కూళ్ళ సిద్ధులు, కుండే సంపత్, సారా బుద్ధ వెంకటరెడ్డి, కుళ్ళ సిద్దులు, వట్టిపల్లి లక్ష్మణ్, సంగి మైసయ్య, నాగరాజు, శేఖర్, బాలయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు



## నిరంతరం ప్రజల్లో ఉండే కమ్యూనిస్టులను గెలిపించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్

*రామన్నపేట, డిసెంబర్ 27 (ప్రభాతవార్త)*

రాబోయే గ్రామపంచాయతీ,స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎంసత్తా చాటెందుకు సిపిఎం కార్యకర్తలు సిద్ధం కావాలని జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో రామన్నపేట సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ త్వరలో రాబోయే గ్రామపంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిస్వార్థంగా ప్రజల కోసం నిత్యం అనేక పోరాటాలు చేస్తూ గ్రామాల్లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాలు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతూ,ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటూ నికరంగా, నిజాయితీగా అనునిత్యం సేవలందిస్తున్న సిపిఎం శ్రేణులను గెలిపిస్తే గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి పథంలో ముందుకు పోతాయని అన్నారు. గ్రామాల్లో సిపిఎం అభ్యర్థుల గెలుపు కోసం గ్రామ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్,కందుల హనుమంతు,మండల కమిటీ సభ్యులు గొరిగె సోములు,గన్నెబోయిన విజయభాస్కర్,నాగటి ఉపేందర్, ఎం డి రషీద్,వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్ ఆవనగంటి నగేష్, శాఖ కార్యదర్శులు పులిబిక్షం, మునికుంట్ల లెనిన్,శానకొండ వెంకటేశ్వర్లు,నాగటి అంజయ్య, నోముల రమేష్,కూనూరు మల్లేశం, గుండాల ప్రసాద్,కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు

*వలిగొండ డిసెంబర్ 27 (ప్రభాతవార్త):*

కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ ప్రధానిగా మనోహన్ సింగ్ ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకురావడం జరిగిందని,ఆయన హయాంలోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని, సమాచార హక్కు చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. భారతదేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు ఆయన శ్రీకారం చుట్టారని,గొప్ప ఆర్థికవేత్త, రాజనీతిపరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, కుంభం వెంకట్ పాపిరెడ్డి, కంకల కిష్టయ్య, పబ్బు ఉపేందర్ బోస్, బత్తిని సహదేవ్, బత్తిని లింగయ్య, చెరుకు.శివయ్య, గుండు దానయ్య, కొండూరు భాస్కర్, కాసుల వెంకటేశం, రేఖల ప్రభాకర్, పులిపలుపుల రాములు, బత్తిని పాండు, ఈతవ రాములు, రావమల్ల తిరుపతయ్య, ఎల్లంకి రాజు, బత్తిని వరుణ్, బుగ్గ ఉదయ్, మైసొల్ల ప్రవీణ్, బత్తిని అరుణ్, అప్పిశెట్టి నరేందర్, కీర్తి రమేష్, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

*భువనగిరి రూరల్ డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :*

మండల పరిధిలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన మాపురం సత్తయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా"ర్యాకల శ్రీనివాస్ తన వంతు సహాయంగా మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి సొంత ఇల్లు లేకపోవడం బాధాకరమైన విషయమని, ప్రభుత్వం స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి బొమ్మరపు బాలరాజు, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్ కే షరీఫ్, గంజి సందీప్ కుమార్, రాంపల్లి అనిల్, మా పురం సతీష్, సంఘరాజు కొండల్ తదితరులు పాల్గొన్నారు.



## పరిశ్రమ పనులను అడ్డుకున్న పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు

### పరిశ్రమ రద్దు చేస్తున్నట్లు ప్రకటించే వరకు పనులు చేయరాదు

### ఆందోళనకు దిగిన పరిరక్షణ వేదిక నాయకులు

*రామన్నపేట, డిసెంబర్ 27 (ప్రభాతవార్త)*

అదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలంలో భారీ యంత్రాలతో పనులను చేపట్టడానికి ప్రయత్నిస్తున్న సిబ్బందిని స్థానిక ప్రజలు, పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు శుక్రవారం అడ్డగించి వాహనాలను బయటకు పంపించి యంత్రాల ఎదుట నిరసన చేపడుతూ బైఠాయించారు ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జిల్లాల పెంటయ్య కోకన్వీనర్ ఎండి రెహాన్ మాట్లాడుతూ అదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ పనులను ప్రారంభిస్తే ప్రజలు తిరగబడతారని, లాజిస్టిక్ పార్కు కూడా అనుమతి తీసుకుని కట్టాలని ఎలాంటి అనుమతులు లేకుండా పనులు ప్రారంభించకూడదని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు ఆందోళనకారులకు పర్యావరణ పరిరక్షణ వేదిక సభ్యులకు వాహనాలను బయటికి పంపించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం నాయకులు బల్గూరి అంజయ్య కందుల హనుమంతు కల్లూరి నగేష్ గొరిగె సోములు ఎండి రషీద్ మునికుంట్ల లెనిన్ పులిబిక్షం చానకొండ వెంకటేశ్వర్లు బుర్ర శ్రీశైలం రేపాక లింగస్వామి మోటె నరేష్ పుట్టల ఉదయ్ కుమార్ గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి

*వలిగొండ డిసెంబర్ 27 (ప్రభాతవార్త):*

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ వద్ద టోకెన్ సమ్మె నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి, రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద టోకెన్ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కార్మికులకు ఐదు లక్షల ఇన్సూ రెన్స్,జీవో 51 సవరణ, మల్టీ పర్పస్ విధానం రద్దు, జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, రెండవ పిఆర్సి లోకి కార్మికులను తీసుకోవాలని,పిఎఫ్ఐఎఫ్ అమలు చేయాలని,తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ జరుగుతుందన్నారు.అనంతరం మాజీ ప్రధానిమన్మోహన్ సింగ్ ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్ మండల అధ్యక్షులు ఎల్లంకి స్వామి బందారు నరసింహ శ్రీశైలం లలిత పుష్పమ్మ పెంటమ్మ హేమలత జహంగీర్ శ్రీరాములు లక్ష్మయ్య చంద్రమ్మ భాను సుధా తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

*భువనగిరి రూరల్ డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :*

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం సంతాప కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, గ్రంధాలయ చైర్మన్ అవేష్ చిస్తి హాజరై మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూరదృష్టి గల నాయకుడు, ప్రఖ్యాత ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ పురోగతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని



లోటు అని దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని సంక్షేమ పథకాలను ప్రజలకు హక్కుగా కల్పించి,విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి ఎన్నో చట్టాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ విషాద తరుణంలో ఆయన కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో , టి పి సి సి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఉద్దీన్ గోరీ , భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖబా బురావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంగా కృష్ణ, మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూచాలా స్వామి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చుక్క స్వామి, గుమ్మడల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగా ప్రవీణ్, అసెంబ్లీ అధ్యక్షుడు వాసుదేవ్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు గోదా చిన్న శ్రీనివాస్ గౌడ్, గోమారి ఎల్లారెడ్డి, ఆదర్శ రైతు సంఘం అధ్యక్షులు ములుగు లక్ష్మయ్య, కొత్త బాల్రాజ్, మైనారిటీ నాయకులు షేక్ షానూర్ బాబా, మొహమ్మద్ కరీం, మొహమ్మద్ హుజూర్ అహ్మద్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పోగుల యాదగిరి, పెండెం సుదర్శన్, శ్రీనివాస్ మెడిగే, హమాలీ సంఘం నాయకులు తుమ్మల రాజు కార్మిక నాయకులు హమాలీ సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించి సంతాప ప్రకటించారు.

## శబరిమలై కి బయలుదేరిన అయ్యప్ప మాలదారులు

*వలిగొండ డిసెంబర్ 27 (ప్రభాతవార్త) :*

వలిగొండ పట్టణానికి కేంద్రానికి చెందిన పలువురు అయ్యప్ప మాలదారులు 41 రోజులపాటు పాలలు మాలలు ధరించి అయ్యప్ప దీక్షలు పూర్తిచేసుకుని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎల్లంకి మురళి గురు స్వామి చే ఇరుముడిని కట్టించుకుని శబరిమలకు బయలు దేరారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మాలదారులు మాట్లాడుతూ స్వామివారి దర్శనంతో తమ జీవితం ధన్యమవుతుందని దీక్ష సమయంలో నియమ నిష్టలు పాటించామని, అయ్యప్ప స్వామి నామ జపం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని అన్నారు.



# అర్థిక సంస్కరణల అధ్యుడు మన్మోహన్‌సిగ్: మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్‌అర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

భారత మాజీ ప్రధాని, పద్మ విభూషణ్, అర్థిక సంస్కరణల అధ్యుడు డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి తీరని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్‌భవన్)లో మహానేత మన్మోహన్‌సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రముఖ అర్థికవేత్తగా దేశ అర్థిక అపత్కాల సమయంలో అయన చేసిన సంస్కరణలే అర్థిక పురోగతికి పునాధులు వేశాయన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు అకాంక్షల మేరకు ప్రత్యేక రాష్ట్ర అవిర్భావానికి అయన చేసిన కృషితో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణకుమహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు, అదార్ కార్డుల జారీ తదితర ఎన్నో సంస్కరణలను, పథకాలనుప్రవేశపెట్టిన అయన లేని లోటు తీర్చలేనిదన్నారు. భవిష్యత్ తరాలకు అయన కీర్తిని చాటడమే అయనకు ఘనమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, పార్టీ సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, దీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి,గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్లుముదిరెడ్డి నర్సిరెడ్డి, కొమ్ము శ్రీనివాస్, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, రుణాల్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, కంచుగంట్ల లింగయ్యయాదవ్,దండా ప్రభాకర్‌రెడ్డి, అమృతా రెడ్డి, అబ్దుల్లా, నాగరాజుయాదవ్,బొంగరాల వినోద్, కృష్ణనాయక్, చక్రీనాయక్, అరీఫ్, చల్లా వెంకన్నయాదవ్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా దామరచర్ల మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్‌అర్ బ్రదర్స్ అధ్వర్యంలో మాజీ ప్రధానిమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్‌మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగామండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రధాని మన్మోహన్‌సింగ్ చేసిన సేవలు మరవలేనివన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రవితేజనాయక్, కొర్ర నాగునాయక్, మాజీ సర్పంచులు బంటు కిరణ్, అంజిరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి గాలంవెంకన్నయాదవ్, సిద్దునాయక్, కర్ణం మోహన్‌రెడ్డి, పూర్ణచంద్రనాయుడు, అన్నెం కరుణాకర్‌రెడ్డి, బారెడ్డి గోవింద్‌రెడ్డి, ఓర్సు వెంకటేశ్వర్లు,జానయ్య, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి పట్లమిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ సంతాపం వ్యక్తం చేసి అనంతరం అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, కౌన్సిలర్ మల్గ రమేష్, నాయకులు అమృతం సత్యం, ఖాదర్‌బాయ్, సలీమ్‌బాయ్, సైదిరెడ్డి, కోల వెంకన్న,మధు, లింగారెడ్డి, దుర్గారావు, అశోక్, అంజయ్య, నాగరాజు, వంశీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మాజీ ప్రధాని మంత్రిమన్మోహన్‌సింగ్ మృతి పట్ల సిక్కు సిగ్గిగర్ కమిటి అధ్వర్యంలో పట్టణంలోని టాకారోడ్డు సిక్కుబజార్ గురుద్వారా సాహెబ్(గుడి) వద్ద మన్మోహన్‌సింగ్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 42వ వార్డు ఇంచార్జి పొదిల శ్రీనివాస్, గురుద్వారా కమిటి సభ్యులుమాన్‌సింగ్, నానాక్‌సింగ్, రామ్ సింగ్, ధర్పాల్‌సింగ్, జంగుసింగ్, బార్బూర్‌సింగ్, అత్మాసింగ్, కమ లేసింగ్, జీవన్‌సింగ్, నల్లగొండ జిల్లా అ ద . ్ య క్షులుఅర్జున్‌సింగ్, సంత్‌సింగ్, సూం జ్‌సింగ్, జస్వత్‌సింగ్, వ ా జా ర్ సి ం గ్ పాల్గొన్నారు.









# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా లక్ష్మి సహస్ర నామ స్తోత్ర పారాయణములు

*మేళ్లచెరువు డిసెంబర్ 27 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీలక్ష్మి సహస్ర నామ స్తోత్ర పారాయణములు, శుక్రవారాభిషేకం, 12వ తిరుప్పావై పాశుర పఠనము, పారాయణములు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకు మార్చనలు, హారతులు, దైవ నామస్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ ఆచారం



ప్రకారం ప్రతి సంవత్సరంలాగానే నేడు మేళ్లచెరువు భక్త బృ ందం ఆధ్వ ర్యంలో చెరువు గట్టుతోపాటు పలు దేవాలయాలను బస్సుయాత్ర ద్వారా భక్త బృంద సభ్యులంతా కలిసి సాంప్రదాయం ప్రకారం వైభవంగా బస్సు యా త్ర నిర్వహించారు. శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసి యున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజు జ ల కొండారెడ్డి, నాగెళ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినా ధుని రంగభట్టరాచారు ్యలు, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుక ిరణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకట కేశవాచా ర్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మినర్సింహాచార్యులు, జోష్యుల శ్రీరామచం ద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన బండారి ఆనంద్ గౌడ్

*బీబీనగర్ డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని శుక్రవారం పులివెందుల లో మండలంలోని రాఘవపురం గ్రామానికి



చెందిన వైయస్ జగన్మోహన్ రెడ్డి వీర అభిమాని బండారి అనంద్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి బాసర సరస్వతి అమ్మవారి చిత్ర పటాని అందజేశారు. జగన్మోహన్ రెడ్డి అనంద్ గౌడ్ ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని శాలువతో సత్కరించారు. ఆనంద్ గౌడ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లో చురుకుగా పని చేసిన జ్ఞాపకాలను జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్, 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంచికంటి భాస్కర్‌గుప్తా-ప్రమీల, మంచికంటి వెంకన్నగుప్తా-డా॥ రాజేశ్వరీ, అశిక్‌సాయిలు, డాకోజి రామకృష్ణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైన డాకోజి లక్ష్మ, మణి చరణ్‌లు సంయుక్తంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ఆలయ ఉపాధ్యక్షులు తుర్పాటి శంకర్, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, కుంటల శశికాంత్, పల్సం రాజేష్, గుండెబోయిన అంజయ్య, పాశం కృష్ణ, గంట నాగరాజు, పాశం సాయికిరణ్, కొలికిపోగు కిరణ్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, టి.వెంకటేశం, ప్రసాదం అనిల్‌చ చెరుకుపల్లి వేణుమాధవ్, కౌశిక్‌రెడ్డి, రాంచరణ్, గోపిచంద్ తదితరులున్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్,
సూర్యాపేట రూరల్,
అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త
సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

*తిరుమలగిరి డిసెంబర్ 27 ప్రభాతవార్త.*

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు దేశం ఏ నాటికి మరిచి లేమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు శుక్రవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో భారత దేశ మాజీ ప్రధానమంత్రి, మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్ అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికీ పని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ సింగ్ హయాంలోనే ప్రారంభించారు. ఆయన చెప్పారు. పేదవాడి అభ్యున్నతి కోసం రూపొందిన విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం,



ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలతో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషించి మన రాష్ట్ర కలను సాకారం చేసిన దార్శనికుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వై నరేష్. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ శాగంటి రాములు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ ప్రజాప్రతినిధులు భూత్ ఇన్చార్జులు వార్డు ఇన్చార్జులు యువజన కాంగ్రెస్ విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి సభ్యత్వానికి మంచి స్పందన

*తిరుమలగిరి డిసెంబర్ 27 ప్రభాతవార్త*



బిజెపి సభ్యత్వలకు మంచి స్పందన ఉందని సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో ప్రజలు అన్యోన్యంగా స్పందిస్తున్నారని సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బొబ్బ భాగ్యారెడ్డి అన్నారు తిరుమలగిరి మండల కేంద్రంలో శుక్రవారం నాడు తుంగతుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల అభిమానాన్ని పొందుతున్నాయని తద్వారా బిజెపిలో చేరడానికి ముఖ్యంగా యువతీ యువకులు తీవ్రంగా స్పందిస్తున్నారని అన్నారు క్రియాశీలక సభ్యతలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అక్కి రాజు యశ్వంత్ మల్లెపాక సాయిబాబా కాప రవికుమార్ కూరాకుల వెంకన్న వేల్పుల బంగారు స్వామి జము రమేష్ భూతం సాగరు పగిలిశంకరు మల్యాపురి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్య

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 27, ప్రభాత వార్త :*

తెలంగాణ ఉద్యమ కారుడు ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ను అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ, కక్ష సాధింపు చర్య అని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను కాంగ్రెస్ అరాచకాలను ప్రశ్నిస్తున్నందుకు కక్షగట్టి కుట్రపూరితంగా ప్రతిపక్ష నాయకులను అక్రమ కేసులతో వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఎర్రోళ్లను అరెస్టు చేయడం వ్యక్తికి రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయలేక అసహనంతో ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీ నాయకులపై బూతులు మాట్లాడుతూ అక్రమ కేసులు తిడుతూ భయపెట్టి నియంతృత్వ పాలన చేయాలని చూస్తున్నాడని అన్నారు. గులాబీ



సైనికులకు కేస లు జైలు కొత్త కావని ఉద్యమ కాలంలో ఎన్నో కేసులు, లాఠీల దెబ్బలు తిని ఉన్నామన్నారు. ప్రభుత్వ ఉన్మాద చర్యలను ఎండగడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరేవరకు నిత్యం ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని ప్రజాస్వామ్య పాలన చేసి ప్రజల సమస్యలు తీర్చాలని కోరారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*



అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశామని మాకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పలువురు తాజా మాజీ సర్పంచ్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా చివ్వెంల సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు జూలకంటి సుధాకర్రెడ్డి, నూతనకల్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మూడి లింగారెడ్డిలు మాట్లాడుతూ అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. మాజీ సర్పంచ్ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 20 ఉత్తమ గ్రామ పంచాయతీల అవార్డులు ఇస్తే అందులో 19తెలంగాణాకే రావడం మేం చేసిన అభివృద్ధికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి కనువిప్పు కలిగించి మా బిల్లులు వెంటనే విడుదల చేసేలా చూడాలని మహాత్మాగాంధీకి వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మాజీ సర్పంచులు గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు నిర్మల గోవిందరెడ్డి, దారావతు భద్రు, మానస రాము, దారావతు వెంకన్న సుజాత, పుట్ట గురువేందర్, పల్లేటి నాగయ్య, హనుమంతరావులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల నిరీక్షణ

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం అమరవరం రైతులు లావు యూరియా కోసం శుక్రవారం గ్రామంలోని పిఏసిఎస్ ఎదుట లైన్ లో నిలబడి ఆందోళన చేపట్టారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం సొసైటీ లోని రైతులకు సబ్సిడీపై అందించే యూరియాను ఒక్కో రైతుకు ఒక్కో తీరుగా ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. సొసైటీ పరిధిలో 4500 ఎకరాలు వరి సాగు అవుతుండగా9000 వేల బస్తాల యూరియా అవసరం అవుతుంది. కాగా రెండు మూడు లారీల లావు (గ్రాన్యులర్) యూరియా తెప్పించి సొసైటీ లో పాలకవర్గం లోని సభ్యులు మాత్రమే తీసుకుంటున్నారని సన్న, చిన్న కారు రైతులకు కాలము చెల్లిన సన్న యూరియా ను అంటగడుతున్నారని వారు ఆరోపించారు. సన్నరకం పొలంలో వేయడానికి ఇబ్బందిగా ఉందని ...సొసైటీ పరిదిలోని



రైతులందరికి దొడ్డు రకం యూరియా ను పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సొసైటీ సెక్రటరీ అమరబోయిన సైదులు ను వివరణ కోరగా ప్రస్తుతం మార్క్ ఫెడ్ నుంచి దొడ్డు యూరియా ఒక లారీ మాత్రమే వచ్చిందని అందరూ అదే కావాలని పట్టు పట్టడంతో కొద్ది సేపు గందరగోళం జరిగిందని చెప్పారు . రేషన్ పద్దతిలో రెండు రకాల యూరియా పంపిణీ చేసినట్లు తెలిపారు .

## గొప్ప ఆర్థిక సంస్కర్త మన్మోహన్ సింగ్

*రాజాపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త.*

దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాలోతు విఠల్ నాయక్, రామ్ గళ్ళ శ్రీను, మేడిశెట్టి సురేందర్, నమిల కేదారి గౌడ్, రేగు సిద్ధులు అంకతి రమేష్, జూకంటి ప్రవీణ్, దూది వెంకటపురం సత్యనారాయణ, బేగంపేట బైరపాండు, గొల్లన స్వామి, కళ్లెం పాండు, పుల్లంగారి పోచయ్య, బత్తెం శ్రీకాంత్, బిక్షపతి, వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా మన్మోహన్ సింగ్ సేవలను కొనియాడుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.



## ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత

*తుర్కపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన సిల్వేరు చంద్రమ్మ నూతన గృహ నిర్మాణానికి గ్రామానికి చెందిన యువకుడు బాలు యాదవ్ 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన ధ్యేయమని ఎవ్వరికీ ఏ సమస్య వచ్చినా ముందు ఉంటానని, తన వంతు సహాయ సహకారాలను అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటి బాల మల్లేష్ ,రాసాల ఐలేష్ స్వామి, తునికి టింకు స్వామి పాల్గొన్నారు

## భౌతిక గాయానికి నివాళులర్పించిన పలువురు నాయకులు

*ప్ర తుర్కపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుడిపాటి శేఖర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పలువురు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి నాయకులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, కర్రె వెంకటయ్య, ఎలగల రాజయ్య, డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, పడాల శ్రీనివాస్, దేవరుప్పల ఐలయ్య ,గడ్డమీది రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు